RNI NO.TELTEL/2010/33275
ఎడిటర్- కలకొండ రామకృష్ణ
# ప్రజా కలం
తెలుగు దినపత్రిక
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com, www.magzter.com

ప్రజాకలం పాఠకులకు,
ప్రకటనదారులకు, అధికారులకు
రాజకీయనాయకులకు, కార్యకర్తలకు
సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు
శ్రీ వసునామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
- ప్రజాకలం టీం

గమనిక
ఉగాది సందర్భంగా
నేడు మా కార్యాలయానికి సెలవు.
కావున సోమవారం సంచిక వెలువడదు.
- ఎడిటర్

ఆదివారం | 30-03- 2025 సంపుటి: 15 , సంచిక: 360, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగే...!



- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన.

2లో

# పండగ పూట సన్నాలకు శ్రీకారం

- నేడు హుజూర్‌నగర్‌లో ప్రారంభించనున్న సీఎం
-50 వేల మందితో సభ.. ఏర్పాట్లను పరిశీలించిన ఉత్తమ్
- ఏప్రిల్ నుంచి 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ

హైదరాబాద్, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

రేషన్‌కార్డులు కలిగిన పేదలకు ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే పథకం ఉగాది పండుగ రోజు శ్రీకారం చుట్టుకోనుంది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఇందుకు వేదిక కానుంది. ఆదివారం సాయంత్రం ఇక్కడ నిర్వహించే సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరస రఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకోసం పట్టణంలోని వై-జంక్షన్ నుంచి రామస్వామిగుట్టకు వెళ్లే దారిలో సన్నబియ్యం ప్రారంభోత్సవ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సభకు హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల నుంచి సుమారు 50 వేల మందిని తరలించేలా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్‌తో కలిసి హెలికాప్టర్‌లో హుజూర్‌నగర్‌లోని రామస్వామిగుట్ట వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో మంత్రితో కలిసి నిర్మాణంలో ఉన్న మోడల్‌కాలనీలోని 2,150 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను పరిశీలిస్తారు. అనంతరం నేరుగా సభావేదిక వద్దకు చేరుకొని సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తారు.అనంతరం సభను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తదితరులు ప్రసంగిస్తారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన హుజూర్‌నగర్, పాలకవీడు, నేరేడుచర్ల, కోదాడలో సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ సభకు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సభావేదిక నిర్మిస్తున్న ప్రాంతాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. సన్నబియ్యం పథకం కోసం వానాకాలం సీజన్‌లో సైతం



సన్నధాన్యానికి కనీస మద్దతు ధరకు తోడు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 89.73 లక్షల రేషన్‌కార్డులు ఉండగా, 2.80 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. వీరితో పాటు కొత్తగా రేషన్‌కార్డుల కోసం మరో 30 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటికీ కలిపి ఏప్రిల్ నుంచి 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. మంత్రి వెంట మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ, సూర్యాపేట కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్, ఎస్పీ నరసింహ ఉన్నారు.

# మజ్లిస్ దేశద్రోహ పార్టీ

## కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

రాజ్యాంగానికి భవిష్యత్తులో ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లోని న్యాయవా దుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ శనివారం రూ.15 లక్షలు మంజూరు చేశారు.



న్యాయవాదులంతా బండి సంజయ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లుపై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందని, ఒవైసీ సహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్‌లో త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో 50 లక్షల సాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గవర్నర్, సీఎం ఉగాది శుభాకాంక్షలు


### రాజ్‌భవన్‌లో వేడుకలు.. పాల్గొన్న సీఎస్, డీజీపీ



హైదరాబాద్, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్‌లో శనివారమే ఉగాది సాంస్కృతిక వేడుకలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. తెలుగు నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఓ ప్రకటనలో అభిలషించారు.. ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఏడాది మరింత సమర్థంగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తుందని వెల్లడించారు.

రైతులు వ్యవసాయ పనులను ఉగాది నుంచి కొత్తగా ప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మరో ప్రకటనలో ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాగా, టీపీసీసీ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీభవన్‌లో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటలకు పంచాగ శ్రవణం ఉంటుందని.. మహేశ్ గౌడ్‌తో పాటు మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొంటారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.




# 520 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తికి కీలక ఒప్పందం

హైదరాబాద్, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025 లక్ష్యసాధనలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 520 మెగావాట్ల హైడల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు హిమాచల్‌ప్రదేశ్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. ఈ ఎంఓయూను తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రక మైలు రాయిగా డిప్యూటీ సీఎం భట్టి అభివర్ణించారు. శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ బృందంతో కలిసి హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాకు డిప్యూటీ సీఎం వెళ్లారు. అనంతరం ఆ రాష్ట్ర సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కుతో భేటీ అయ్యారు. సుఖ్వీందర్ సింగ్, భట్టి సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేగంగా




పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ ఒప్పందం చేసుకున్నట్టు చెప్పారు. విద్యుత్ వనరుల విస్తరణలో ఇది మంచి పరిణామమన్నారు. జల విద్యుత్ అత్యంత విశ్వసనీయమైన గ్రీన్ పవర్ అని ఆయన పేర్కొన్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతూ.. ఉండగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తున్నదని చెప్పారు.

### గ్రీన్‌పవర్ సామర్థ్యాన్ని పెంచుతాం

హిమాచల్‌ప్రదేశ్ హిమాలయ పరీవాహక నదులతో నిండి ఉన్న రాష్ట్రమని, ఏడాదిలో 9 నుంచి 10 నెలల పాటు అక్కడ హైడల్ పవర్ ఉత్పత్తికి వాతావరణం అనువుగా ఉంటుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. హిమాచల్‌తో పోలిస్తే దక్షిణ భారతదేశ నదులపై హైడల్ విద్యుత్ ఉత్పత్తి కాలం పరిమితంగా ఉంటుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ సహజ వనరులను వినియోగించుకొని తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణహిత విద్యుత్‌ను అందించాలనే అందించనున్నట్టు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ పవర్ సామర్థ్యాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. ఈ ఒప్పందం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో పాటు హిమాచల్ ప్రదేశ్ హైడ్రో ఎలక్ట్రిక్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాడనికి సహాయపడుతుందని పేర్కొన్నారు.






# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగే...!

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### - రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన.

**పాలేరు మార్చి 29(ప్రజా కలం న్యూస్)**

పాలేరు తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగ రోజే అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గడిచిన 15 నెలల కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేసిన పాలనపై తెలంగాణ ప్రజలందరూ సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు, రూ. 500కే గ్యాస్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు బంధుతో పాటు సన్నాలకు బోనస్ కల్పించిన ఘనత తమదేనన్నారు. ఇళ్లు లేని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా మంజూరు చేస్తూ వస్తున్నామని దీనిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తాజాగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువకుల ఉపాధి కోసం రాజీవ్



యువవికాస్ పేరుతో రూ. 50వేల నుంచి రూ.4లక్షల రుణం ఇచ్చే పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లోని సుమారు 5లక్షల మందికి పైగా యువతకు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ విశ్వావసు నామ' సంవత్సరంలోనూ ఇదే రకమైన పాలనను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దరిచేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# తెలుగుదేశం ఆవిర్భావంతోనే సంక్షేమానికి నాంది

### -పెద్దపల్లి మాజీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి

### -ఘనంగా 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు






**పెద్దపల్లి,మార్చి29:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)**

సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో అన్న నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీది ఘనమైన చరిత్ర అని టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అన్నారు.టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి తిరుపతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి పలువురు పార్టీ నాయకులతో కలిసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండా ఎగురవేసి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ దేశ రాజకీయ రంగంలోకి తారాజువ్వలా దూసుకువచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే తెలుగు బావుటాను ఎగురవేసిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని,పేదల జీవితాలకు పెన్నిధిగా,అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా,బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చిందన్నారు. తెలుగుజాతికి మార్గదర్శం చేసి,రాష్ట్ర ప్రగతి, ప్రజారంజక పాలన చేసిన మహానాయకుడు ఎన్టీఆర్, నీతివంతమైన రాజకీయాలతో దేశంలోనే ప్రాంతీయ పార్టీలకు సముచిత గౌరవాన్ని,భాగస్వామ్యాన్ని కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశమన్నారు.ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీ ప్రణాళికను రూపొందించి, 43దశాబ్దాలుగా పేదరికం నిర్మూలన, బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల నియంత పాలనకు అంతం పలికేందుకు ప్రజలు తెలుగుదేశానికి మద్దత్తు తెలుపాలని కోరారు.అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు కోల కిషన్ రావు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామరావు సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీని స్థాపించి పేదలకు కూడు,గూడు,గుడ్డ అందించడమే ధ్యేయంగా పాలన సాగించారని కొనియాడారు.రూ.2లకే కిలో బియ్యం ఇచ్చి పేదలకు కడుపునిండా అన్నం పెట్టారని ప్రశంసించారు.ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి దేశంలోని ఇతర రాష్ట్రాల వారు కూడా అమలు పరచారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోప్పుల మురళి,మధుకర్, అక్కపాక చంద్రయ్య,పెరుక శ్రీనివాస్, బొంకూరు సతీష్,పెరుక సుదాకర్,ఈర్ల శంకర్,మాచర్ల రాజు,కుక్క శంకర్,విక్రమ్ తోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు

రుద్రంగి, మార్చి 29,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా విద్యార్థులు షడ్రుచుల సమ్మేళనం, ఉగాది పచ్చడి తయారు చేసి ఉ






పాధ్యాయులకు, విద్యార్థులకు పంపిణి చేసారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్స్ లతికా, హరినాథ్ రాజ్ లు మాట్లాడుతూ.. ఉగాది ప్రత్యేకమైన షడ్రుచుల సమ్మేళనం మాదిరి ప్రజల జీవితం కూడ అన్ని రకాల అనుబంధం ఉంటుందని అన్నారు. శ్రీ విశ్వవసు నామ సంవత్సరం విద్యార్థులకు కలిసి రావాలని, ఉన్నత ఫలితాలు సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ బాబు నంబీయర్, ఏలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మాస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలి


### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 29 (ప్రజాకలం):మెట్ పల్లి ధర్మాస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆసుపత్రి వైద్యులకు సూచించారు.శనివారం మెట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కొరత ఉన్న మందుల విషయమై వెంటనే టి ఎస్ ఎం ఐ డి సి అధికారులతో మాట్లాడి వెంటనే మందుల కొరత లేకుండ తెప్పించుకోవాలని కోరారు.అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి నూతన భవనం గురించి అసెంబ్లీలో చర్చించానని,త్వరగా పనులు పూర్తి చేసి మా మెట్ పల్లి ప్రాంత ప్రజలకు అందుబాటులో తేవాలని కోరడం జరిగిందన్నారు.ఆస్పత్రిలో నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా, గర్భిణులకు తగిన సూచనలు ఇచ్చి నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కు సూచించారు.జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ తో మాట్లాడి మెట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి మరింత మంది వైద్యులని కేటాయించాలని అన్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో అసెంబ్లీలో ప్రస్తావించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసి ఆస్పత్రి నిర్మాణం పూర్తీ చేయాలని కోరినట్లు వెల్లడించారు.నూతన ఆస్పత్రి పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభం అయితుందని ఆశాభావం వ్యక్తం చేసారు.పేద ప్రజలందరూ ఆస్పత్రిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిరుపేద ముస్లింలకు 'సురభి' రంజాన్ తోఫా

### -రూ.10లక్షల నిత్యావసర సరుకుల పంపిణీ



పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్ష చేపట్టే నిరుపేద ముస్లిం కుటుంబాలకు సురభి వైద్య కళాశాల యాజమాన్యం రంజాన్ తోఫా అందజేసింది.శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్స్ లో 10 లక్షల రూపాయల నిత్యావసర సరుకులను నిరుపేద ముస్లిం కుటుంబాలకు సురభి వైద్య కళాశాల చైర్మన్ సురభి హరిందర్ రావు,సెక్రెటరీ సురభి మహేందర్ రావులు అందజేశారు.



ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో నెలరోజుల పాటు ముస్లింలు కఠిన ఉపవాస దీక్ష చేపడతారని,రంజాన్ పవిత్ర పర్వదినం కోసం గత మూడేళ్లుగా నిరుపేదలకు ప్రతి ఏడాది 10లక్షల రూపాయల సరుకులు అందిస్తున్నామ న్నారు.ప్రతి వ్యక్తి తాను సంపాదించే దాంట్లో కొంత దానం చేయాలని ఖురాన్ లో రాసి ఉందన్నారు.నిరుపేదలకు సరుకులు అందించిన హరేందర్ రావు, మహేందర్ రావు లను పెద్దపల్లి మైనార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.వీరిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని,నిరుపేదలకు ఏదో విధంగా సాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎంఏ హమీద్,మసూద్,హాది, జావీద్,అలీం,మతిన్,సజ్జాద్, ముస్తాక్,సోడా బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ట్రినిటీ డిఎడ్ కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లిలోని ట్రినిటీ డిఎడ్ కళాశాలలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ప్రారంభం సందర్భంగా శనివారం ఘనంగా ఉగాది వేడుకలు జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా కళాశాల ట్రైనీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి,షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని,బూరెలు,పులిహోర వంటి ప్రత్యేక వంటకాలను తయారు చేశారు.మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాలను ప్రారంభించారు.ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ వేడుకలకు హాజరై ఉగాది పచ్చడిని స్వీకరించి పంచాంగ శ్రవణం చేశారు.విద్యార్థులకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావి ఉపాధ్యాయులుగా కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ బిఈడి,డిఎడ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఐ.రజని -రెడ్డమ్మ,హరి,బుర్ర తిరుపతి,అధ్యాపకులు దిలీప్ శర్మ,మధుకర్,పి తిరుపతి,రమేష్,సుజాత,అనురాధ,జ్యోతి,సునీత, శారద తదితరులు పాల్గొన్నారు.




# గాయత్రి లో సాంప్రదాయబద్ధంగా ఉగాది వేడుకలు

### -విద్యార్థులకు షడ్రుచుల ఉగాది పచ్చడి పంపిణీ



పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు ఉగాది వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా,గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు లక్ష్మీ గణపతి సరస్వతికి పూజలు చేశారు.గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఉగాది పండుగ తెలుగువారి నూతన సంవత్సరానికి మొదటి రోజు అని,ఇది చైత్ర శుక్ల పక్ష పాడ్యమి నాడు జరుపుకుంటారని ఆమె తెలిపారు.ఉగాది పండుగ యొక్క పౌరాణిక,ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరిస్తూ,నూతన సంవత్సర ఆరంభంలో ఆచరించాల్సిన ఆచారవ్యవహారాలు,పంచాంగ శ్రవణం యొక్క ప్రాముఖ్యత,పంచాంగంలోని గ్రహ గమనాలు మన జీవితంపై చూపే ప్రభావం వంటి అంశాల గురించి ఆమె చక్కగా వివరించారు.గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి అని,ఇది తీపి,కారం,చేదు,పులుపు,వగరు,ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనంగా ఉంటుందని తెలిపారు.జీవితంలో జరిగే వివిధ అనుభవాలను ఈ పచ్చడి సూచిస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా అందరికీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,అందరూ ఈ నూతన సంవత్సరంలో తమ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రముఖ వేద పండితులు శ్రీ ప్రవీణ్ సిద్ధాంతి ముఖ్య అతిథిగా పాల్గొని,ఉగాది పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు చేసిన పలు నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేద పండితుల ప్రసంగం ద్వారా సాంస్కృతిక,ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్ని పొందారు.

# దోమల నివారణ కు మందు పిచికారి



మల్లాపూర్ మార్చి 29 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండలం కొత్త ధాం రాజ్ పల్లి గ్రామం లో శనివారం దోమల నివారణ మందు ను గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశిధర్ రెడ్డి ఆధ్వర్యం లో దోమల నివారణలు వాడ వాడ లో పిచికారి చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధులు రాకుండా గ్రామం లో దోమల మందు ను స్ప్రే చేస్తున్నామని ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు.


# మహాత్మ జ్యోతిబాపులే డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్




ఎండపల్లి, ధర్మపురి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రం లో జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి పూలే డిగ్రీ కళాశాల ఉత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం వార్షికోత్సవం సందర్భంగా కళాశాల లో నిర్వ హించిన క్రీడ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా జ్యోతిబాపులే డిగ్రీ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థులకు ఎటువంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకు రావాలని కలశాల భవనం చిన్నది గా ఉండటం వల్ల కొంత ఇబ్బంది ఉందని చెప్పడం జరిగిందని త్వరలోనే వేరే భవనంలోకి మార్చి తరగతులు కొనసాగిస్తామని విదార్థుల వసతి విషయం లో భోజనం విషయంలో విద్య విషయంలో ఎక్కడ సమస్యలు తలెత్తకుండా చూడాలని ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# జాతీయ పోలీస్ బాస్కెట్ బాల్ క్రీడలకు జగదేవ్ పేట బచ్చల రాజేష్ ఎంపిక




ఎండపల్లి, మార్చి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన బచ్చల రాజేష్ ఉద్యోగరీత్యా కానిస్టేబుల్ గా హైదరాబాదులో పోలీస్ ప్రధాన విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు బాస్కెట్బాల్ క్రీడలకు ఎంపిక అయినాడు ఉత్తరప్రదేశ్ లక్నో లో ఏప్రిల్ 7 నుండి 11వరకు జరిగే జాతీయ స్థాయి పోలీస్ క్రీడలకు వెల్గటూర్ మండల్ జగదేవ్ పేట నివాసి అయిన బచ్చల రాజేష్ ఉద్యోగ రీత్యా కానిస్టేబుల్ గా హైదరాబాద్ లో పోలీస్ ప్రధాన విభాగం లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడా కారుడిగా రానిస్తూ, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించాడు. నాటి నుండి పలు పోలీస్ బాస్కెట్ బాల్ క్రీడల్లో జాతీయ స్థాయిలో వరుసగా రెండు సార్లు అవకాశం పొందారు. ఈ ఎంపిక పట్ల జిల్లా పోలీస్ అధికారులు, గ్రామ ప్రజలు, వివిధ ప్రజ సంఘాల నాయకులు, గ్రామ యువత హర్షము వ్యక్తం చేసారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ముందస్తు ఉగాది సంబరాలు

## -ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో




ఎండపల్లి, మార్చి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శనివారం రోజున ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు 5 వ తరగతి తెలుగు పాఠ్యాంశం లోని నూతన సంవత్సరాలు ఉగాది పండుగ అంశాన్ని ప్రతిపాదకగా తీసుకొని రేపటి ఉగాది పండుగ కు అన్వయిస్తూ విద్యార్థిని విద్యార్థులకు తెలుగు నూతన సంవత్సరం ఎలా ప్రారంభం అవుతుందో ఈ ప్రాంతపు సంస్కృతి సాంప్రదాయాల పట్ల చిన్నారి బాల బాలికల తో అవగాహన కల్పించే నిమిత్తం నేర్చుకొని చేయడం అను విద్యాబోధన విధానం ఆధారం చేసుకొని పాఠశాల లో కృత్యాధార బోధన నిర్వహించినట్లు తెలిపారు ఉగ అంటే నక్షత్ర గమనం ఆది అంటే మొదలు అనే అర్థం అని ఉ గాది అంటే సృష్టి ప్రారంభమైన రోజుగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎండపల్లి మండల విద్యాధికారి గుండేటి రామచంద్రం ఉ పాధ్యాయులు ఎస్ రమాదేవి ఆర్ మాలతి వి ప్రశాంత్ ఎన్ నరేష్ కుమార్ కే కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ రాజ్యలక్ష్మి శారద విద్యార్థిని విద్యార్థులు వేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన అర్చకులు అరుట్ల రంగాచారి పాల్గొన్నట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు.

# మారేడుపల్లి లో పౌర హక్కుల దినోత్సవం

## -గిర్ధావర్ అన్వేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి హఫీస్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, మార్చి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని మారేడుపల్లి గ్రామం లో గిర్దావర్ అన్వేష్, పంచాయతీ కార్యదర్శి హఫీజ్ ల ఆధ్వర్యం లో శనివారం రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సమావేశం లో గిర్ధవర్ అన్వేష్, పంచాయితి కార్యదర్శి హఫీజ్ మాట్లాడుతూ భారతదేశం విభిన్న జాతుల మతాల సంస్కృతుల నిలయమ ని దేశంలో ఉన్న ప్రతి పౌరునికి స్వేచ్ఛాయుత వాతా వరణం లో బ్రతకడానికి సర్వ పౌర హక్కులు ఉంటాయని అట్టి హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరులకు రాజ్యాంగం ద్వారా రక్షణ ఉంటుందని తెలిపినారు పిల్లలకు మహిళలకు వృద్ధులకు వికలాంగు లకు రాజ్యాంగం ప్రత్యేక హక్కు లను కల్పించిందని తెలిపినారు వారిపై వివక్ష చూపితే చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపినారు పౌరులు హక్కులతో పాటు విధుల పట్ల కూడా అవగాహన కలిగి ఉన్నట్లయితే పౌర సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని అధికారు లు తెలియజేశారు ఇట్టి కార్య క్రమం లో వెటర్నరీ అధికారి బుర్ర మనోజ్ ఏ.ఎస్.ఐ మునీర్, హాస్టల్ వార్డెన్ అఫ్జల్, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్త హరిత, సిఏ లక్ష్మి, విఓఏ రజిత, కారోబర్ గర్వందుల లక్ష్మీనారాయ ణ గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

## సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్

ఏటుర్ నాగారం, మార్చి 29 : (ప్రజాకలం ప్రతినిధి)

ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యానికి గురై నిమ్స్ హైదరాబాద్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన ఏటూరు నాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన సమతా ఫౌండేషన్ సభ్యుడు కొండగొర్ల రాజేష్ సతీమణి కొండగొర్ల చంటి కి రెండున్నర లక్షలు ఎల్ ఓ సి ఇప్పించి ఆపదలో ఆదుకున్నారని తెలిపారు. కొండగొర్ల చంటి కి శస్త్ర చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఖర్చు అవుతాయని నిమ్స్ వైద్యులు వెల్లడించగా వెంటనే ఆ నిరుపేద కుటుంబానికి సహాయం చేయవలసిందిగా మంత్రి సీతక్కకు విన్నవించానని ఆయన తెలిపారు. వెంటనే మంత్రి సీతక్క స్పందించి రెండున్నర లక్షల ఎల్ ఓ సి ఇప్పించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్నారని అన్నారు,.. ఆపదలో స్పందించిన మంత్రి సీతక్కకు, మంత్రి పిఏ సతీష్ కు, సమతా ఫౌండేషన్ తరపున దుర్గం నగేష్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కొండగుర్ల రాజేష్ మాట్లాడుతూ మంత్రి సీతక్క చేసిన సహాయానికి కృతజ్ఞుడనై ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. తమ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడంలో సీతక్కకు ఎవరు సాటి లేరని దుర్గం నగేష్ పేర్కొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతి పట్ల సంతాపం వెలిబుచ్చిన డివిజన్ పాస్టర్లు

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 29 (ప్రజాకలం) :క్రైస్తవ మత బోధకుడు ప్రవీన్ పగడాల మరణం సందర్భంగా కోరుట్ల డివిజన్ పాస్టర్లు



తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ చిన్నతనంలోనే చేసిన ఆధ్యాత్మిక, సామాజిక, సేవలను కొనియాడుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంబేద్కర్ పార్క్ వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు. నియోక వర్గ అధ్యక్షుడు సామ్యేల్ నాయక్, ప్రధాన కార్యదర్శి బ్రదర్ బొద్దురి సతీశ్, ఉపాధ్యక్షుడు ఎలియా మెంగు, గౌతమ్, డాక్టర్ జాకబ్ కిరణ్, కోశాధికారి గిద్యోను, రాజా, బలిపీఠం, అపొస్తలు, ప్రభాకరరావు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ముందస్తు ఉగాది సంబరాలు

**మల్లాపూర్, మార్చి 29 : ( ప్రజా కలం ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శనివారం రోజున ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరుపుల సుధాకర్ తెలిపారు. నూతన సంవత్సరా ఉగాది పండుగ అంశాన్ని ప్రతిపాదకగా తీసుకొని ఉ గాది పండుగ కు అన్వయిస్తూ విద్యార్థిని విద్యార్థులకు తెలుగు నూతన సంవత్సరం ఎలా ప్రారంభం అవుతుందో ఈ ప్రాంతపు సంస్కృతి సాంప్రదాయాల పట్ల చిన్నారి బాల బాలికల తో అవగాహన కల్పించే నిమిత్తం నేర్చుకొని చేయడం అను విద్యాబోధన విధానం ఆధారం చేసుకొని పాఠశాల లో కృత్యాధార బోధన నిర్వహించినట్లు తెలిపారు. ఉగ అంటే నక్షత్ర గమనం ఆది అంటే మొదలు అనే అర్థం అని, ఉగాది అంటే సృష్టి ప్రారంభమైన రోజుగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి వంశిందర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు ప్రజ్ఞ, ప్రియాంక పాల్గొన్నారు.



# చెలరేగిన ఇరు గ్రామాల సరిహద్దు వివాదం



మల్లాపూర్ మార్చి 29 ( ప్రజా కలం ప్రతినిధి)

సరిహద్దు సమస్య రెండు గ్రామాల మధ్య తీవ్ర రసాభాస కు దారి తీసింది. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట, నడికూడ గ్రామాల మధ్య గత కొంత కాలం నుండి సరిహద్దు సమస్య తో ఇరు గ్రామాల మధ్య అల్లర్లు చెలరేగు తున్నాయి. శనివారం మొగిలిపేట గ్రామస్తులు తము పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు స్థలం కోసం సదరు సరిహద్దు వివాదాస్పద స్థలాన్ని చదును చేశారు. ఈ విషయం తెలుసున్న నడికూడ గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసున్న పోలీసు లు అక్కడికి చేరుకొని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఎమ్మార్వో వీర్ సింగ్ ఇరు గ్రామాల ప్రజల కు నచ్చ చెప్పిన పరిస్థితి అదుపు లో రాకపోవడం ఆర్డీవో శ్రీనివాస్, డిఎస్పీ రాములు, మెట్ పల్లి, కోరుట్ల సిఐ లు అనిల్ ,సురేష్ బాబు లు ఆయా సర్కిల్ పరిది లోని ఎస్సై లు తమ పోలీసు సిబ్బంది తో వచ్చి ఎలాంటి గొడవలు జరగకుండా పరిస్థితి అదుపు లోకి తెచ్చారు. పరిస్థితి గురించి అడిషనల్ కలెక్టర్ కు సమాచారం ఇవ్వగా ఏప్రిల్ 16 రోజు ఇరు గ్రామాల సరిహద్దు సమస్య ను పరిష్కరిస్తామని అడిషనల్ కలెక్టర్ బి .ఎస్ లత ఫోన్ ద్వారా ఇరు గ్రామాల ప్రజలకు తెలువగా గ్రామస్తులు శాంతించారు. సామాజిక మాధ్యమ ల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎవరు చేయవద్దని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# ఉత్తమ పురోహిత అవార్డు

## -అవార్డు ను అందుకున్న బ్రహ్మశ్రీ శ్రీమంతుల సాయినాథ్ ఆచార్య అంబారిపేట

ఎండపల్లి, మార్చి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన శ్రీమంతుల సాయినాథ్ ఆచార్య మెగా హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన వాస్తు, జ్యోతిష్య, పురోహితం లో గ్లోబల్ ఐకన్ అవార్డును సినీ ప్రముఖులు కమేడియన్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ బాబూమోహన్, చేతుల మీదుగా అవార్డును అందుకు న్నారు ఈ కార్యక్రమం లో సినీ హీరో సూర్య, హీరోయిన్ శీలాసింగ్, సినీ యాక్టర్స్ మెగా హెల్ప్ చైర్మన్ యాక్టర్ శిరీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం

## - కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్, కల్వకుంట్ల సంజయ్



మల్లాపూర్ మార్చి 29 ( ప్రజా కలం ప్రతి నిధి) కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం లోని కార్యాలయం లో మల్లాపూర్ మండలానికి చెందిన 8,74,000 /- ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రూపాయలు గల 43 సిఎం ఆర్ఎఫ్ చెక్కులతో పాటు 700,812/- ఏడు లక్షల ఎనిమిది వందల పన్నెండు రూపాయల విలువగల ఏడు కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధి దారులకు అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది అని ఋణ మాఫీ పూర్తిగా చేయకుండా రైతులను అగం చేసింది అని విమర్శించారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతు బంధు ను రైతులకు పెట్టుబడి సాయం కూడా చేయలేక చెత్తులేసేంది అని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని తెలిపారు.

## వెల్గటూర్ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు రాయంచు సదాశివ్ ఆధ్వర్యంలో

# తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎండపల్లి,మార్చి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లో రాజరాంపల్లి గ్రామం లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలుగుదేశం పార్టీ మాజీ నాయకు లు ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వ ర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు గత 43 ఏళ్ల క్రితం పేద వాడికి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ లేని ప్రభుత్వాలు ఎందుకని, స్వర్గీయ నందమూరి తారక రామారావు అప్పటి ప్రభుత్వ పరిపాలనను వ్యతిరే కించి తెలుగుదేశం పార్టీని స్థాపించాడని, తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రాగా ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు పేద ప్రజలకు ఎన్నో సేవలు అందించారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ అధ్యక్షులు రాయంచు సదాశివ్, తెదేపా సీనియర్ నాయకుడు సముద్రాల రమేష్ గుప్తా, స్వామి సత్యనారాయణ, ఎన్టీఆర్ అభిమానులు ఎలుక ఆంజయ్య, కేడం చంద్రయ్య, మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరం

గొల్లపెల్లి మార్చి 29 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో గొల్లపెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువైద్య డాక్టర్లు ఆవులు, గేదెలు, గొర్రెలు, మెకలు, కోళ్లు మొత్తం 400 ల పశు వులకి వైద్యం చేయగా కొన్ని పశువులకి గర్భకోశ , చుడి పరీక్షలు చేశారు. దూడలకి నట్టల నివారణ మందులు వేశారు. ఏ ఎం సీ ఛైర్మెన్ భీమా సంతోష్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల వాటి పోషణ పట్ల రైతులు ఎప్పటికప్పుడు అవగాహన తో పాటు పోషణ పట్ల నూతన విధానాలను పాల దిగుబడిపై నూతన ఒరవడి లను నేర్చుకోవాలని ఉచిత పశువైద్య క్యాంపులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చెర్మెన్ భీమా సంతోష్, ఉపాధ్యక్షుడు పురపాటి



రాజి రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.తిరుపతిగౌడ్ , మార్కెట్ సభ్యులు వి అనుషా, గ్రామ పంచాయితీ కార్యదర్శి సతీష్, మార్కెట్ కార్యదర్శి, మార్కెట్ సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## రూ. 2 లక్షల రుణమాఫీతో దేశానికే ఆదర్శం

## -ఎమ్మెల్యే విజయరమణ రావు



సుల్తానాబాద్,మార్చి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 130వ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే విజయరమణా రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధాన్యం కొనుగోలులో ఎలాంటి కటింగ్ లు లేకుండా పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు.బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని ఆయన విమర్శించారు.సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించి రైతులను ప్రోత్సహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.సుల్తానాబాద్ సింగిల్ విండో 102 కోట్ల రూపాయల టర్నోవర్ కు చేరుకొని పారదర్శక పాలన అందిస్తోందని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,డిసిఓ శ్రీమాల,ఇతర అధికారులు,కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# తైబజార్ వేలం ఏప్రిల్ 2 వరకు అవకాశం

## -తైబజార్ కాంట్రాక్ట్ కు రూ. 50 వేల డిపాజిట్

పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు తైబజార్ కాంట్రాక్టును బహిరంగ వేలం వేయనున్నట్లు పెద్దపల్లి పురపాలక సంఘం కమిషనర్ ఆకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 3న ఉదయం 11 గంటలకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈ వేలం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గల వ్యక్తులు మార్చి 28 నుంచి ఏప్రిల్ 2 సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలో రూ. 50 వేల డిపాజిట్ చెల్లించాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం పని వేళల్లో మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆ ప్రకటనలో కమిషనర్ వెంకటేష్ తెలిపారు.

# మంత్రి కి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు

జూలపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు ను జూలపల్లి యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్,ఆవుల సంతోష్,పిట్టల రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో సత్కరించి, తెలుగు సంప్రదాయ పండగ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, మంత్రి ఆశీస్సులు మండల ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాముఖ్యతనిచ్చే ఉగాది పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవి సెలవుల్లో టీచర్ల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు

జగిత్యాల ప్రతినిధి మార్చి 29 ( ప్రజా కలం)వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు అన్నారు కోడిమ్యాల్ మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిప్పాయపల్లె గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు గారి పదవి విరమణ సన్మాన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల తో సహా మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయులు అందరికీ మే నెల లో బదిలీలు పదోన్నతులు కల్పించాలని కోరారు పాఠశాల పని దినాలకు ఇబ్బంది కలగకుండా విద్యార్థులకు నష్టం జరగకుండా షెడ్యూల్ ని రూపొందించి వేసవి సెలవుల లో నిర్వహించాలని సూచించారు ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు 37 సంవత్సరాలుగా స్కూల్ అసిస్టెంట్ గా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా మండల విద్యాధికారిగా పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేశారని సేవే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఎనలేని సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పని చేయాలని వారు అన్నారు అనంతరం వెంకటేశ్వరరావు ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాలు శ్రీనివాస్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పుష్పలత పి ఆర్ టి యు టి ఎస్ మండల నాయకులు శ్రీనివాస్ ప్రభుదాస్ విజయ రావు తదితరులు పాల్గొన్నారు



# మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ కృషి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కృష్ణారావు

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 29 (ప్రజాకలం):రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు అన్నారు. మెట్పల్లి



పాత బస్ స్టాండ్ లోని బిస్మిల్లా మజీద్ లో రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు లబ్ధి చేకూర్చే పథకాలు ఎన్నో ప్రవేశపెట్టిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, సోయల్, తాలహా, అవేజ్ ,షేక్ మమ్మద్ ,చర్లపల్లి రాజేశ్వర గౌడ్ , నర్సాగౌడ్ ,అల్లూరు మహేందర్ రెడ్డి ,షకీల్. వసీం బిజ్జాల శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విశ్వబ్రాహ్మణుల ఆయుధాల పూజ పండుగ ఉగాది



ఎండపల్లి, మార్చి 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) మానవాళి మనుగడకు విశ్వబ్రాహ్మణులు చేసే పనులు మూలం. మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ (ఇనుముపని) కుమ్మరి, (కర్ర పని) వడ్రంగి, (వంట గిన్నెలు, పల్లాల తయారి పని) కంచరి, (బండ పని శిలలను శిల్పాలు చేసే) కాశ (బంగారు పని) అవుసుల అనే విశ్వబ్రాహ్మణ కులంగా పంచ ఉప కులాల వారు అనాదిగా వస్తున్న కాలం నుంచి పంచ వృత్తులు చేస్తూ సమాజ హితులుగా ఉన్నారు. వీరు ఉపయోగించే పనిముట్లు, ఆయుధాలను తెలుగు సంవత్సరాది ఉగాదికి ఒకరోజు ముందు నుంచి కొద్ది రోజుల పూజలు చేస్తారు. ఈ పూజల్లో వారు పనిచేసే వస్తు సామాగ్రిని మహమ్మాయి దేవత విగ్రహం ముందు ఉంచి భక్తి శ్రద్ధలతో అసలు సిసలైన పండుగ వాతావరణంలో విశ్వకర్మలు, విశ్వబ్రాహ్మణులు పూజలు నిర్వహిస్తారని నాగ సముద్రాల విశ్వకర్మ తెలిపారు.

# ఆస్తి పన్ను పెనాల్టీ ని గడువులోపు సద్వినియోగం చేసుకోండి..

## - ఇంచార్జ్ కమిషనర్ జె. అరుణశ్రీ

గోదావరిఖని, మార్చి 29: (ప్రజా కలం ప్రతినిధి)

ఆస్తిపన్ను బకాయలపై ప్రభుత్వం ప్రకటించిన 90 శాతం పెనాల్టీ మినహాయింపు అవకాశం ఎక్కువ మంది ఉపయోగించుకోవడానికి సెలవు దినాలైన ఆది, సోమవారలలో నగర పాలక సంస్థ కార్యాలయంలో రుసుములు స్వీకరించే కౌంటర్లు యధాతథంగా పని చేస్తాయని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ జె.అరుణ శ్రీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అలాగే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పన్ను వసూలు సిబ్బంది కూడా యధావిధిగా ఈ రెండు రోజులు సేవలందిస్తారని తెలిపారు. 90 శాతం పెనాల్టీ మాఫీ గడువు మార్చి 31 తో ముగిసిపోనున్నందున బకాయదారులు త్వరపడి మిగిలిన రెండు రోజుల్లోపుగా ఆన్ లైన్ లో లేదా ఇంటి ముందుకు వచ్చే వార్డు అధికారి వద్ద లేదా నగర పాలక సంస్థ కార్యాలయంలో చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# రికార్డ్ స్థాయిలో బొగ్గు రవాణా..

## - సి.యస్.పి ఉద్యోగులను అభినందించిన ఆర్జీ.1 జీఎం లలిత్ కుమార్



గోదావరిఖని, మార్చి 29: (ప్రజా కలం ప్రతినిధి)

ఆర్జీ.1 జీడికె సి.యస్.పి లో శుక్రవారం 6 రేకులు బొగ్గు రవాణా చేసి సుమారు 24,068 టన్నుల బొగ్గు రవాణా చేయటం జరిగిందన్నారు. మార్చి నెల రవాణా లక్ష్యం 4,74,300 టన్నులకు గాను తేది 28.03.2025 నాటికి 4,81,850 టన్నుల రవాణా చేసినందుకు శనివారం ఆర్జీ.1 జిఎం డి. లలిత్ కుమార్ అధికారులను, సూపర్వైజర్లను ఉద్యోగుల ను, యూనియన్ నాయకులకు ఇతర కార్మికులకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో మును ముందు కుడా సమిష్టి కృషితో అంకిత భావంతో కలిసి కట్టుగా పని చేసి జీడికె-1 సి.యస్.పి కి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను సాదించాలని తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆర్జీవన్ కన్వీనర్ గా ఆరేపల్లి హరీష్ నియమాకం..

## - జిఎం తో సమావేశమైన నాయకులు



గోదావరిఖని, మార్చి 29: (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్140/2018 అర్జీ వన్ ఏరియా కన్వీనర్ గా 2 వ బొగ్గు గనిలో విధులు నిర్వహిస్తున్న ఆరేపల్లి హరీష్ ను నియమించారు. ఈ మేరకు శనివారం అర్జీ వన్ జిఎం లలిత్ కుమార్ తో జరిగిన సమావేశంలో సంఘం జనరల్ సెక్రెటరీ ఆంథోటి నాగేశ్వర్ రావు కమిటీ ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల హక్కుల రక్షణకు ఎల్లప్పుడూ సభ్యులు కట్టుబడి పని చేయాలని సూచించారు.

హక్కుల సాధనలో సంఘం సమస్యలు పరిష్కారంలో జిఎం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు ఎల్కతుర్తి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు సెంట్రల్ కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్ ఏరియా లైసెన్స్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు నాయకులు ఈర్ల రాజేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గద్దం శంకర్, రాకేష్, రాజేష్, సంతోష్, శివ, బాలకిషన్, శరత్, సుభాష్, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు..



గోదావరిఖని, మార్చి 29 : (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా ముందస్తుగా ఉగాది సంబరాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా అధ్యక్షతనలో జరిగిన ఉగాది సంబరాల లో విద్యార్థులందరికీ విశ్వావాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ,

ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి అనుకున్నటువంటి ఆశయాలను,కొత్త పుంతలు తొక్కుతూ, ఉత్సాహంతో ఎటువంటి ఒడిదుడుకులు ఎదురైనా వాటిని ఛేదిస్తూ వారి యొక్క లక్ష్యాన్ని చేరుకోవాలని కోరుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని షడ్రుషుల సమ్మేళన అయినటువంటి ఉగాది వచ్చడిని దాని యొక్క విశిష్టతను విద్యార్థులందరికీ వివరించారు.

అనంతరం తెలుగు విభాగం వారు ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి ఉగాది వచ్చడి యొక్క విశిష్టతను,పంచాంగ శ్రవణం వినిపించడం జరిగింది.

కళాశాల విద్యార్థులందరూ విద్యలో రాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా, తెలుగు విభాగం అధ్యాపకులు సమత, అరుణ,అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఖని న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలకు మద్దతు

## - అండగా నిలుస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, మార్చి 29: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత అయిదు రోజులగా స్థానిక లేబర్ కోర్టు ముందు కోర్టు విధులను బహిష్కరించి, రిలే నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మద్దతు తెలిపారు. న్యాయవాదుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి తన మద్దతు తెలిపారని గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో న్యాయవాదులపై జరుగుతున్న మరణకాండకు నిరసనగా గత అయిదు రోజులుగా గోదావరిఖని బార్ అసోసియేషన్ తరుపున చేపట్టిన న్యాయమైన రిలే నిరాహార దీక్షలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మద్దతు తెలపడంతో పాటు, న్యాయవాద రక్షణ చట్టం ఏర్పాటు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారని తెలిపారు. ఎమ్మెల్యే కు గోదావరిఖని బార్ అసోసియేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా న్యాయమైన దీక్షకు మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ నమస్సులు తెలియజేస్తున్నామని, ఈ దీక్షలో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్క న్యాయవాదికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానీ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఇతర మద్దతుదారులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణం లోని నాగారం శ్రీ ఆంజనేయ స్వామిగుడి కి వాటర్ ప్యూరిఫైడ్ అందజేత



(రాయికల్ మార్చి :29 ప్రజా కలం ప్రతినిధి)నాగారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మంచినీటి వాటర్ ప్యూరిఫైడ్ ను భక్తులకు మాచర్ల హరిదాస్ అందచేయడం జరిగింది. దాత కుమారుడు రాజశేఖర్ ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఈఓ విక్రమ్ కుమార్ గౌడ్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, ధర్మకర్తలు రాయిల్ల ప్రభాకర్, సందెల గణేష్,ఓజ్జెల రాజరెడ్డి,కల్లెడ రాజు,సిర్పా మణిదీవ్,నోముల జ్యోతి,రాజేందర్, ఆలయ అర్చకులు భరత్ శర్మ ఆలయ సిబ్బంది హేమాద్రి మరియు భక్తులు పాల్గొన్నారు.



# సమత ...ఆత్మీయత...!

## -మతసామరస్యానికి ప్రతీక రంజాన్
## -కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్ మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు హిందువులు సైతం పాల్గొని మత సామరస్యానికి అతీతంగా రంజాన్ మాసం నెల సమత ...ఆత్మీయత కనిపిస్తోందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.శనివారం రాయికల్ పట్టణంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మున్ను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్



రెడ్డి పాల్గొన్నారు.ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు పండ్లు అందించి ఇఫ్తార్ విందును ప్రారంభించారు.ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని అన్నారు.మతసామరస్యానికి ప్రతీకగా రంజన్ మాసమని అందరూ సుఖశాంతులతో,సహోదర భావంతో మెలగాలని ఆకాక్షించారు.సుమారు 600మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన మున్ను, జంగిలి కిషోర్ లను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సూర్, మైనార్టీ నాయకులు షాకీర్,మసూద్,మోభిన్,బాబా,ఖలీల్,శంశీర్,నబి సాబ్, ముజాఫర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్,నరేష్, నాగరాజు,రాకేష్ నాయక్,రాజేష్,గుమ్మడి సంతోష్, మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గ్రీన్ వుడ్ హైస్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు

రాయికల్ మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఉగాది ముందస్తుగా సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. క్లాసులన్నీ నిత్య నూతనాలతో మామిడాకులతో అలంకరించుకుని వివిధ రకాల పుష్పాలతో పాఠశాల ముందు ముగ్గులు వేసుకున్నారు. ఉగాది పచ్చడి చేసుకొని ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్ రెడ్డి ఉగాది ప్రాముఖ్యతను గురించి పిల్లలకు, ఉపాధ్యాయులకు



తెలియజేశారు.ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అనగా నక్షత్ర గమనం – జన్మ – ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయనదే సంవత్సరాది. ఉగాది – వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది. ఆరు రుచులతో కలయికతో ఏర్పడిన పచ్చడి ప్రాముఖ్యతను కూడా వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి మరియు ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేష్ రెడ్డి, డైరెక్టర్ కాకరా శ్రీనివాసరెడ్డి, యజ్ఞశ్రీ, అనిత హెడ్మాస్టర్ రాజేష్,ఉపాధ్యాయులు,పిల్లలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయికల్ మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా శనివారం దుబాయ్ ఫోర్స్ 10 కంపెనీ గ్రూపు సభ్యులు కలిసి జమ చేసిన రూ.10,500 లను రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన తోకల రవీందర్ మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దుబాయిలో మహేందర్ మేము ఓకే కంపెనీలో పనిచేసే వారమని,దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కష్టాల్లో ఉన్న దుబాయ్ ఫోర్స్ 10 కంపెనీ గ్రూపు సభ్యుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.



# చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలి

### -రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు.
### -మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక.
### -ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా.
### -తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు.





**మంథని,మార్చి29:(ప్రజాకలం ప్రతినిధి)**

చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.శనివారం రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు.కమాన్ పూర్,రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం,మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం,నూతన ఆర్డిఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని,అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు.చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు.మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని,దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు.షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు.పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు.ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు.మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.రైతులకు 2 లక్షల రుణ మాఫీ,500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు.రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.ఉద్యమ సమయంలో కూడా కమాన్ పూర్ మండలానికి జూనియర్ కళాశాల, జే.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కళాశాల,హార్టికల్చర్ యూనివర్సిటీ, 130/32 సబ్ స్టేషన్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నేడు కమాన్ పూర్ మండలం తో పాటు రామగిరి,ముత్తారం మండలాల్లో కూడా నూతన తహసిల్దార్ కార్యాల భవనాలను నిర్మిస్తున్నామని,మంథని లో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు.అనంతరం రామగిరి మండలంలో 65 లక్షలతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు,67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు,మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు,30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు,35 లక్షలతో చేపట్టిన ముత్తారం కసూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు,80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,తహసీల్దార్ లు ఎస్ ఇ పి ఆర్ కె చక్రవర్తి ఈ ఈ పి పి ర్.గిరీష్ బాబు,డి ఈ.నవీన్ కుమార్ సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### -రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.
### -ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం సకాలంలో అందించాలి.
### -సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్.




పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం ప్రతినిధి) జిల్లాలో షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,డిసిపి,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ కే లక్ష్మీనారాయణ,కుత్రం నీలాదేవి,రేణిగుంట్ల ప్రవీణ్,జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్,సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు.జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య,వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ,జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు.ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100 శాతం పని దినాలు కల్పించాలని,వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు,నీడ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ శాఖలలో ఎస్సీ ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు.ఎస్సీలు హత్యకు గురి కాబడితే చట్టం ప్రకారం వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం,పెన్షన్,భూమి మంజూరు చేయాలని అన్నారు.గత 5సంవత్సరాలుగా ఎస్సీ హత్య కేసుల్లో అందించిన పరిహార వివరాలు అందించాలని, నెల రోజుల వ్యవధిలో పెండింగ్ పరిహారం,ఉద్యోగం పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు.అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్,సభ్యులను జిల్లా అధికారులు,ఉద్యోగులు,వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, పెద్దపల్లి,గోదావరిఖని ఏ.సి.పిలు,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వేదవ్యాసలో ముందస్తు ఉగాది సంబరాలు

కాల్వశ్రీరాంపూర్,మార్చి29:(ప్రజాకలం ప్రతినిధి)మండల కేంద్రంలో గల వేదవ్యాస ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించారు.పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ కొత్త సంవత్సరంలోకడిగిడుతూ ఉగాది సంబరాలు నిర్వహించుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ కొత్త ఆశలతో,కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని సూచిస్తూ,అరిషడ్వర్గాలను జయించాలి అంటే షడ్రుచులకు ప్రతీకలు అయినటువంటి ఆనందం జీవితంలో ఉత్సాహం,చెడు,బాధలు కలిగించే అనుభవాలు,నేర్పుకోవించాల్సిన పరిస్థితులు,కొత్త సవాళ్లు,సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు వీటన్నిటి నుంచి బయటికి వస్తేనే విజయం సాధిస్తామని ఉగాది పచ్చడి లాగా కమ్మగా ఉంటుందని అలాగే జీవితంలో ఎదగాలని ఆలోచన వస్తుందని,విశ్వవసునామ సంవత్సరం మనందరినీ విశ్వంలో వాసికెక్కించేలాగా అంటే గొప్ప పేరు సంపాదించుకునే లాగా ఉంటుందని ఆకాంక్షిస్తూ అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అందరూ ఐకమత్యంగా ఉండాలని సూచించారు. అనంతరం చిన్నారులకు ఉగాది పచ్చడి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుర్రం దివాకర్,ప్రిన్సిపల్ కోట సదయ్య,జూపాక దేవామని,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎం శ్రీకాంత్,పి శ్వేత,జి లావణ్య,డి స్వాతి,ఎం శ్రీలేఖ,టీ జోష్నా దేవి,కె అర్చన,బి శ్రావణి,టీ కావ్య,పి కావ్య,అశోక్,క్రాంతి కుమార్,బద్రి రమేష్ స్వరూప,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంప్రదాయ దుస్తులు పిండి వంటలు అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.



# దాతృత్వం కరుణను పెంపొందించే పవిత్ర మాసం రంజాన్

## -ముస్లింలకు బీఆర్ఎస్ ఇఫ్తార్ విందు

## -మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



జూలపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసమని,ఇది ఉపవాసాలు,ప్రార్థనలు,దాతృత్వం మరియు కరుణతో నిండిన మాసమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ మసీదు ఆవరణలో ముస్లిం సోదరులకు శనివారం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ ఇఫ్తార్ విందులో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు.అనంతరం దాసరి మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని,ఉపవాస దీక్షలు దైవానికి దగ్గర చేస్తాయని అన్నారుఈ మాసంలో పేదలకు ఆకలితో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయన అన్నారు. మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు.ఇఫ్తార్ విందులో పాల్గొన్న వారికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నన్నే సాహెబ్,ఎండీ అంకూస్,లాల్ ముహమ్మద్,అక్రమ్ హుస్సేన్,హుస్సేన్,గౌస్ పాషా, ఫాజులుల్లాహ్,ఫకీర్ ముహమ్మద్, అహ్మద్ హుస్సేన్,ఇమామ్ అలీ, షాబోద్దిన్,ఎండీ సమద్, అజీజ్, ఖాజామియ్య,ఫజ్జు,తాజోద్దిన్,రహీం పాషా,లోక రవీందర్ రెడ్డి తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 29:

జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని అభిలషించారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. ప్రస్తుత శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవనాలు వెళ్లదీయాలని ఆకాంక్షించారు.

## ఇసుక ధర తగ్గించడం సామాన్యులకు ఎంతో మేలు.

### ఏవైఎస్ బాల్కొండ నియోజకవర్గం అధ్యక్షుడు జిన్నా జనార్ధన్.



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 29:

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి చొరవతో ఇసుక ధర తగ్గడం వల్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, బాల్కొండ నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిన్నా జనార్ధన్ తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర ఆకాశాన్నంటిందని, పేద, మధ్యతరగతి వారు ఇల్లు కట్టుకోవాలంటే భయపడేవారని, సిమెంటు స్టీలు ధరలకంటే ఇసుక ధరె ఎక్కువగా ఉండేదని జనార్ధన్ తెలిపారు. ఇసుక ధరను తగ్గించినందుకు అంబేద్కర్ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులే ఇసుక ధరను తగ్గించడాన్ని తప్పు పడుతున్నారని,పేద ప్రజలకు మేలు జరిగితే సహకరించాలి తప్ప వ్యతిరేకించకూడదని జనార్ధన్ సూచించారు.

## ఏప్రిల్ 14న పబ్లిక్ హాలీడే ప్రకటించిన కేంద్రం..

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 29:

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజును పబ్లిక్ హాలీడేగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశ వ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఏప్రిల్ 14న ప్రభుత్వ సెలవు దినంగా అధికారికంగా పాటించాలని నోటిఫికేషన్ విడుదల చేసింది.



కృషికి గుర్తింపుగా ప్రభుత్వం సెలవు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన శాశ్వత కృషికి గుర్తింపుగా ప్రభుత్వం సెలవు దినాన్ని పాటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఆఫీస్ మెమోరాండం జారీ చేసింది. ఈ క్రమంలో బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వచ్చే ఏప్రిల్ నెల 14న భారతదేశం అంతటా పారిశ్రామిక సంస్థలు సహా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటిస్తూ నోటిఫికేసన్ జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ సమాజంలో సమానత్వం అనే కొత్త శకాన్ని స్థాపించిన రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బీమ్ రావు అంబేద్కర్, అంబేద్కర్ సెలవు దినం. బాబా సాహెబ్ నమ్మకమైన అనుచరుడు, ప్రధాని నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ ప్రజల మనోభావాలను గౌరవించారు అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సీపీ



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 29:

నిజమాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీస్ శాఖ తరపున విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజలు ప్రజలందరూ ఎలాంటి అభద్రతాభావంతో లేకుండా సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ప్రజలు శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కూసుమంచి ఎంపీవో రామచంద్రయ్య.



పాలేరు మార్చి 29(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని శనివారం జీళ్ళచెరువు గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూసుమంచి మండల పంచాయతీ అధికారి రామచంద్రయ్య ప్రారంభించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మమిలిఖాన్ ఆదేశించారు. దీంతో జీళ్ళచెరువు పంచాయతీ లో గ్రామ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీవో రామచంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉందని, ప్రజలకు తాగునీటిని అందించాలనే ఆలోచనతో చలివేంద్రాలను ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సరిపడే విధంగా కుండల్లో ప్రతి రోజు తాగునీటి ఏర్పాటు చేయాలని సూచించారు. శుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, కత్తి శ్యామ్, బాలబోయిన గోపి, రాంగోపాల్, సిబ్బంది గోపి రమేష్, నాగయ్య, సాయి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత

## - బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి శ్రీలత.



పాలేరు మార్చి 29(ప్రజా కలం న్యూస్)

బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కూసుమంచి మండల ప్రత్యేకాధికారి శ్రీలత అన్నారు. శనివారం కూసుమంచి మండలం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ విభాగము కౌన్సిలర్ డీ నిరోష ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ పిల్లలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేవిధంగా బాధ్యతగా ఉండాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్ నిరోష మాట్లాడుతూ 0నుంచి 18 సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ సంబంధించిన విషయాలు అనగా బడిబయట పిల్లలకు, బాలికలకు, బాలకార్మికులకు, బాల్యవివాహములకు, భిక్షాటన, అక్రమ దత్తత తదితర విషయాల గురించి తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో కూడా ఈ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఏసీడీపీవో ఉదయశ్రీ మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ప్రతి గ్రామంలో అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలలపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ బాధ్యులను చట్టానికి అప్పజెప్పి, బాలలకు న్యాయం జరిగేవిధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీలత, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎస్సై నాగరాజు, సీడీపీవో ఉదయశ్రీ, మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, మండల మెడికల్ ఆఫీసర్ కిషోర్ కుమార్, ఎంపీవో రాంచందర్ రావు, ఏపీఎం తిరుమలరావు, కౌన్సిలర్ నిరోష, బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ముందుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలి

### -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

### ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు,

### -డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల.







ఖమ్మం మార్చి 29(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ముందుగా పేదలకు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ లో టి.యు.ఎఫ్.ఐ.డి. సి. నిధులు కోటి రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రఘునాథ పాలెం మండలం వి.వి. పాలెంలో వివి పాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ నుండి ఇల్లందు - వైరా బైపాస్ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వివి పాలెం గ్రామం ఎస్.సి. కాలనీ నందు సి.ఆర్.ఆర్. నిధులు 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అవకాశం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులలో ప్రజల సహకారం అవసరమని, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ గా ఉన్నారని, ఆయనతో మనం మరిన్ని కార్యక్రమాలు చేయించుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజి వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ నివేదిక పంపామని అన్నారు.

ఖమ్మం నగరం చుట్టు చేపట్టిన జాతీయ రహదారులు పూర్తి చేసుకుంటే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని మంత్రి తెలిపారు. అర్హులకు భూ పట్టాలను ఆర్డిఓతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించు కోవాలని అన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను మండల అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మొదటి దశలో పేదలను ఎంపిక చేసి ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, దశల వారీగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు. శ్రీరామ్ హిల్స్ లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేశామని, వారం రోజులలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడియం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్ లో నగరానికి ఆకర్షణీయంగా క్లాక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారిశుధ్య నిర్వహణ, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు పాత్ర పోషించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రానైట్ సబ్సిడీ రూ. 19 కోట్ల విడుదలకు సంబంధించిప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు హరినాథ బాబు, యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తుంబురు దయాకర్ రెడ్డి.

పాలేరు మార్చి 29(ప్రజా కలం న్యూస్)

నేలకొండపల్లి మండల కేంద్రంలోని శనివారం మార్కెట్ యార్డ్ నందు చేతన ఫౌండేషన్ వారు సమాజానికి ఎంతో ఉపయోగపడే కార్యక్రమం చేపట్టారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లిలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో స్వార్ధంతో కూడుకున్న ఆలోచనలు ఉన్నాయి. అలాంటి సమయంలో చేతన ఫౌండేషన్ వారు సొంతంగా విరాళాలు సేకరించి వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి మనిషి తన వంతు బాధ్యతగా సమాజానికి ఏం చేయాలో ఆలోచించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని. సురేష్,కొమ్మినేని.అనిల్,నవీన్ మరియు




నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల. సీతారాములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి.రమేష్,నెల్లూరి. భద్రయ్య, భూక్యా సురేష్ నాయక్, బొందయ్య,మామిడి.వెంకన్న, హనుమంత రావు,లక్ష్మీ నారాయణ,నాగరాజు,అంజనీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ.ఉగాది పండుగ శుభాకాంక్షలు

### -ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.

ఖమ్మం మార్చి 29(ప్రజా కలం న్యూస్) ఖమ్మం జిల్లా తెలుగు నూతన సంవత్సరాది (శ్రీ



విశ్వావసు నామ సంవత్సరం) ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సామరస్య ధోరణిలో మెలగాలని సూచించే.. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆరగిద్దాం, పంచాంగ శ్రవణం విని.. అందుకు తగ్గట్టుగా ఏడాది ప్రణాళికను రచించుకుందాం. అని పేర్కొన్నారు.అన్నీ శుభాలే జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి. శనివారం ఓ ప్రకటన వెలువడింది.

# తల్లాడలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ..

## అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వితరణ.. రానున్న రోజుల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు.. షేక్. జానీపాషా

తల్లాడ మార్చి 29 ( ప్రజా కలం న్యూస్ ):
రంజాన్ పర్వదినం సందర్భంగా తల్లాడ మండలంలో ముస్లిం సోదరులకు శనివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తల్లాడ పట్టణానికి చెందిన



షేక్. అహ్మద్ గారి జ్ఞాపకార్థం ఆయన కుమారులు షేక్. అక్బర్ గారు, షేక్. ఖదీర్ పాషా గార్ల కుటుంబసభ్యుల సహకారంతో (అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ) ఆధ్వర్యంలో 500కుటుంబాల ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. తల్లాడ, నారాయణపురం, మల్లవరం, వెంకటాపురం, ఎన్టీఆర్ కాలనీ ముస్లిం సోదరులకు షేక్ అహ్మద్ గారి కుమారుడు అక్బర్ గారు, మనువడు జానీపాషా గార్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అహ్మద్ గారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ గ్రామాలతో పాటు తల్లాడ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులందరికీ పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా తల్లాడ మండల ప్రజలకు వారు ప్రత్యేక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ షేక్ మస్తాన్, నాయబ్ సదర్ షేక్ మెహారాజ్, గాలిబు, మజార్, షేక్ యూసుఫ్, ఆయా గ్రామాల ముస్లిం మత పెద్దలు బహుదూర్, కమాల్, ముస్తఫా, సైదా, పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ లో నిర్వహించవలసిన పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు అనివార్య కారణముల వలన ఏప్రిల్ 9కి వాయిదా

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక మర్చి 30
హైదరాబాదులోని రామంతపూర్ లో ఏప్రిల్ 18,19 తారీకులలో జరిగే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ మరియు మే నెలలో జరిగే ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లాస్థాయి ఎంపికలను




నిర్వహించవలసి ఉండగా ఏప్రిల్ ఒకటవ తారీఖున సిటీ స్టైల్ జిమ్ లో నిర్వహించుటకు గాను మీడియా ప్రముఖంగా తెలియజేయడం జరిగినది. కానీ కొన్ని సాంకేతిక అనివార్య కారణాలవల్ల, ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలను ఏప్రిల్ 9వ తేదీన యధావిధిగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లోని, సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో నిర్వహించబడతాయి.సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్ కేటగిరీలలో పురుషులు మరియు మహిళలకు అన్ని విభాగాలలో పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు వారి యొక్క ఒరిజినల్ ఆధార్ కార్డుతో రావలసిందిగా కోరుచున్నాము. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభన్ నాయక్ మరియు డి వి శంకర్రావు (ఎస్ బి ఐ రిటైర్డ్ మేనేజర్ ) తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి అభిషేకం

## -ఆలయ వ్యవస్థాపకులు మహంకాళి ఆంజనేయులు చారి



శామీర్ పేట / మార్చ్ 29 ( ప్రజా కలం ప్రతినిధి ):
ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపకులు మహంకాళి ఆంజనేయులు చారి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మూడు చింతలపల్లి మండల పరిధిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆలయ వ్యవస్థాపకులు మహంకాళి ఆంజనేయులు కుటుంబ సభ్యులతో స్వామి వారికి అభిషేకం నిర్వహించి ఉగాది పచ్చడిని చేసి స్వామివారికి నైవేద్యం పెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.



# ఘనంగా సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో ఉగాది, రంజాన్ ఉత్సవాలు



శామీర్ పేట / మార్చ్ 29 ( ప్రజా కలం ప్రతినిధి ) :
తుర్కపల్లిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో ఉగాది, రంజాన్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం శామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామంలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో ఉదయం ఉగాది, రంజాన్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహభరితంగా పాల్గొనగా, పాఠశాల ఆవరణ సంప్రదాయ హర్షధ్వానాలతో మార్మోగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా తిరుపతి రెడ్డి విచ్చేసి, ఉగాది పండుగ ఉత్సవం యొక్క మహత్తును వివరించారు. కొత్త సంవత్సరాన్ని సంతోషంగా ఆహ్వానించేందుకు, మన సంప్రదాయాలను గౌరవించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో ముఖ్యం అని అన్నారు. అదే విధంగా, రంజాన్ పవిత్రతను గురించి తెలియజేస్తూ, ఉపవాస దీక్ష వల్ల మనలో ఓర్పు, సహనం పెంపొందుతాయని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వరప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, విద్యార్థులు తమ చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా గుర్తుంచుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. రంజాన్ నెలలో ఉండే పరుపరివిదాల దానధర్మాలను పాటించడం ద్వారా సమాజంలో ప్రేమ, ఏకతా నెలకొంటాయని ఆయన అన్నారు. సంస్థాపకుల అభినందనలు: ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను, టీచర్లను పాఠశాల ఇంచార్జ్ గ్రేస్ రెడ్డి అభినందించారు. అలాగే, గౌసియా ప్రత్యేకంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విధంగా, ఉగాది, రంజాన్ పండుగలు సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో ఆనందోత్సాహాల నడుమ, సంప్రదాయబద్ధంగా నిర్వహించబడాయి.





# ముఖ్యమంత్రి సహాయ నిధి.... నిరుపేదల పాలిటి పెన్నిధి...

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 47 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు.
ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీదా రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు మక్సుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, విజయ్, హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బచ్పన్ ప్లే స్కూల్ లో ఘనంగా ఉగాది, రంజాన్ వేడుకలు.




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బచ్పన్ ప్లే స్కూల్ లో ఆదివారం ఉగాది మరియు సోమవారం రంజాన్ వేడుకలను పురస్కరించుకుని శనివారం నాడు పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ టి.పూర్ణిమ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది మరియు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఇందులో భాగంగా డైరెక్టర్ పూర్ణిమ ఉగాది పచ్చడి తయారు చేయటం పట్ల అవగాహన పరుస్తూ ప్రీ ప్రైమరీ చిన్నారులతో కలిసి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం రంజాన్ పురస్కరించుకుని చిన్నారులు నమాజ్ చేసి , ఒకరికొకరు షీర్ ఖుర్మా తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు ఒకేరోజు ఉగాది మరియు రంజాన్ పండుగలను జరుపుకుని మతసామరస్యాన్ని చాటుకున్నారు. చిన్నారులకు మన పండుగలు, సంస్కృతి – సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాలంటే పాఠశాలల్లో తప్పనిసరిగా ఇటువంటివి నిర్వహించాలని ఈ సందర్భంగా పూర్ణిమ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడారు. ఇందులో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో ప్రత్యేక పూజలు

## -అన్నదానం చేసిన అద్రాస్ పల్లి మాజీ ఉపసర్పంచ్ గ్యార జహంగీర్

శామీర్ పేట / మార్చ్ 29 ( ప్రజా కలం ప్రతినిధి ) :
శ్రీ విష్ణు శివాలయం వద్ద ఘనంగా అన్న ప్రసాదం వితరణ చేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అద్రాస్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గ్యార జహంగీర్ వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో ప్రత్యేక పూజలు

శామీర్ పేట / మార్చ్ 29 ( ప్రజా కలం ప్రతినిధి ):
ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిష్యపరి వ్రాజక, డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి తెలిపారు.



శనివారం మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో ఆయన విలేకరులకు వెల్లడించారు." విశ్వ వసు నామ" తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నవగ్రహ పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు గాయత్రి మహా క్షేత్రంలో వేద పండితులు సూర్యనారాయణ, హనుమత్ ప్రసన్న పండితులు పంచాంగ శ్రవణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాలకు దగ్గరగా పని చేయాలి:కొలన్ హన్మంత్ రెడ్డి.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కాంగ్రెస్ కార్యకర్తలు అంబేద్కర్ ఆలోచన విధానాలకు దగ్గరగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల అధ్యక్షులు బేకు శ్రీనివాస్ మరియు




131 డివిజన్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు ఎండీ జాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం టి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్, బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప, గడ్డం రాజేందర్ రెడ్డి, రాధాకృష్ణ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే పరమావదిగా పనిచేస్తున్నా: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో కూడా ప్రతీ ఒక్కరికి అందుబాటులో ప్రజాసంక్షేమం ధ్యేయంగా పనిచేస్తానన్నారు.



## పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని
## మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గియాలి: పాలభిందెల శ్రీనివాస్


ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఐదు గంటలకు పెరుగుతున్న ఎండను దృష్టిలో పెట్టుకొని తీసుకోవలసిన జాగ్రత్తలు, వడ దెబ్బ తగలకుండా, ఆరోగ్య పరమైన సూచనలపై నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. చాలి, చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఎండలు పెరుగుతున్న సందర్భంలో పని గంటలు తగ్గించాల్సింది పోయి అదనపు గంటలు చేయాలనీ అధికారులు చెప్పడంపై ఆయన మండిపడ్డారు. ఎండ కాలం మున్సిపల్ కార్మికులకు తరుచుగా ఉచిత వైద్య శిబిరాలు పెట్టి వైద్యం చేయాలని కోరారు. మున్సిపల్



కార్మికులు ధరించే దుస్తువులు, చెప్పులు, చీపుర్లు, టోపీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో గ్రామ పంచాయతిగా ఉన్నపుడు ట్రాక్టర్లతో చెత్త సేకరించే వారని, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తరువాత చెత్త సేకరించడం ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి పోవడం వల్ల అది ఒక మాఫీయాగా తయారైయిందన్నారు. ఉదయం షాపుల వద్ద డబ్బులు వసూలు చేయడం ప్రైవేట్ కాంట్రాక్టు వ్యక్తులకు ఇవ్వడం వల్ల షాపుల వద్ద వసూలు కూడా మాఫియాగా మారుతుంది.

పెద్ద, పెద్ద వెంచర్లు, అపార్ట్మెంట్ పర్మిషన్లు లేకుండా నిర్మిస్తున్న చూస్తూ ఊరుకుంటున్న మున్సిపల్ అధికారులు చిన్న, చిన్న షాపులు, తోపుడు బండ్ల వద్ద ఇరువై రూపాయలు, ముప్పై రూపాయలు వసూలు చేస్తున్నారని సిబ్బంది అంటున్నారని ఆలా చేయడం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ అధికారులు కార్మికులను ఇబ్బంది పెడితే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ నాయకులు దుర్గయ్య, నర్సమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, లక్ష్మి, అమృతమ్మ, సూపర్వైజర్ జీతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకెట్ అసోసియేషన్ ట్రెజరర్ గా పాపయ్య



తుర్కపల్లి, మార్చి 29(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ కోశాధికారిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పాపయ్య పెద్దాకుల గెలుపొందారుఅయన గెలుపు పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,సొంత ఊరికి ,మండలానికి గుర్తింపు తెచ్చినందుకు గాను పలువురు అభినందించారు. భవిష్యత్తు లొ ఇంకా మరెన్నో ఉన్నత పదవులను సాధించాలని కోరుకున్నారు

## ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం
### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి, మార్చి 29(ప్రజా కలం ప్రతినిధి)

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' నినాదానికి పిలుపుని చ్చారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై



సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జ్ బొజ్జ సంధ్య రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిసెట్టి నర్సింలు, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,ఓబీసీ జిల్లా జనరల్ సెక్రటరీ పవన్ రాజ్, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్,, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు పలుగుల శ్రీనివాస్, నిఖిల్ గౌడ్, సోన్నాయిల రఘు, పాంగల బాలకృష్ణ పని గట్ల సుదర్శన్, రాజారాం నాయక్ , సోమోల వెంకటేశం, బోరేడ్డి మహిపాల్ రెడ్డి, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ విశ్వావసునామ సంవత్సర పంచాంగం కు ప్రత్యేక పూజలు
### శ్రీ రామకృష్ణ సాయి మంజుల ఆధ్వర్యంలో పంపిణీ.......

యాదగిరిగుట్ట, మార్చి 29
( ప్రజా కలం ప్రతినిధి)

ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈసారి కూడా రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త పర్యవేక్షణలో నూతన సంవత్సరం శ్రీ విశ్వా వసునామ పంచాంగం ఆవిష్కరణ శనివారం నిర్వహించారు. ఆలయంలో మొదటగా ప్రత్యేక పూజలను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నంగునూరు రాజు ఇతర సభ్యులచే చేపట్టారు. ప్రతి ఒక్కరికి శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు,



ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆదర్శంగా ఉన్నాయని ప్రముఖ వాస్తు పండితులు పబ్బోజు శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా మొదటగా ఆలయంలో ఆలయ అర్చక స్వాములు గోత్ర నామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, మాశెట్టి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్ కుమార్, గంగిశెట్టి రాజు, నంగునూరు కృష్ణమూర్తి, సింగారం పెంటయ్య, మొలుగు సోమలింగం, ఇమ్మడి నర్సింలు, పుసునాల సాయి కృష్ణ, నంగునూరు సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అన్ని దేవాలయాలకు, అర్చక స్వాములకు, పలువురు ప్రముఖులకు పంచాంగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

## విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ చేసిన కలెక్టర్
### జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం



**యాదగిరిగుట్ట, మార్చి 29**
**( ప్రజా కలం ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారాచార్యులు ఆధ్వర్యంలో శనివారం సురేంద్రపురి వాసవి నిత్యాన్నదాన సత్రంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ శనివారం జరిగినది. ఈ కార్యక్రమానికి ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హరికీర్తి అమరేశ్వర శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరేశ్వర శర్మ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాడిపంటలు అభివృద్ధి చెంది అన్ని విధాలుగా ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నారు. జిల్లా అధ్యక్షులు రాజేశ్వరశర్మ మాట్లాడుతూ విశ్వా వసు నామ సంవత్సరం అనగా విశ్వ వసు అనగా ప్రజలు ప్రేమ మైత్రితో కలిసిమెలిసి ఉంటారని ఈ సంవత్సరం ప్రజలలో ప్రేమాభిమానాలు పెరిగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని చెప్పారు అదేవిధంగా ఈ సంవత్సరం ధూప దీప నైవేద్య అర్చకులు అందరికీ కూడా ప్రేమ అభిమానాలు పెరిగి పరస్పరం అన్యోన్యంగా కొనసాగాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అర్చకుల పట్ల కూడా ప్రేమాభిమానం చూపిస్తూ అర్చకుల అభివృద్ధికి పాల్పడాలని కోరుకున్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారాచార్యులు మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు అభివృద్ధి చెంది అన్ని విధాలుగా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ విధముగా ప్రజలందరికీ ఆ పరమేశ్వర అనుగ్రహంతో మంచి జరగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ప్రతినిధులు మహిళ కన్వీనర్ శ్రీమతి విశాలాక్షి జిల్లా కోశాధికారి నిమ్మల అమలేశ్వర్ సహాయ కార్యదర్శి తిరుమల కిషోర్ వివిధ మండలాల అధ్యక్షులు నారాయణమ్ మణికంఠ శర్మ ప్రతాపురం వేణుగోపాలచార్యులు రామడుగు మణికంఠ శర్మ పోగులకొండ ఆదిత్య శర్మ అర్చకులు వేదాటి విక్రమ్ శర్మ లక్కవజ్జుల పాండురంగ శాస్త్రి వేదాటి సత్యనారాయణ శర్మ జూలపల్లి వీరభద్రయ్య స్వామి ఆకుల కోటేశ్వర్ పార్నంది రామ్మూర్తి శర్మ మంగవెల్లి చైతన్య చార్యులు గట్టు పాండు ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బెజుగం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చే పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

## విద్యుత్ అధికారి కి ధన్యవాదలు తెలిపిన సుధాకర్ నాయక్

తుర్కపల్లి, మార్చి 29(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండ లో విద్యుత్ ఓవర్ లోడ్ కారణంగా



తండాలో శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తండావాసులు విద్యుత్ సమస్యను మండల విద్యుత్ అధికారి బిక్షపతి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి 25 కే.వి ట్రాన్స్ఫారం అందించి విద్యుత్ సమస్యను పరిష్కరించినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోతు సుధాకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ రాజబాలి, అసిస్టెంట్ లైన్మెన్ సాగర్ నాయక్, సురేష్ నాయక్ ,గుగులోతు శంకర్ నాయక్ ,తండావాసులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్యుల అన్నదాన కార్యక్రమాలు అభినందనీయం

యాదగిరిగుట్ట, మార్చి 29 ( ప్రజా కలం ప్రతినిధి)

రాజపేట మండలంలోని రఘునాథపురం రాజపేట గ్రామాలలో ఆర్యవైశ్యులు ప్రతినెల నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసించారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా పెద్దల జ్ఞాపకార్థం శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద, రఘునాథపురం గ్రామంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహణ పట్ల పాల్గొన్నవారు ఆర్యవైశ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, మాశెట్టి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్ కుమార్, గంగిశెట్టి రాజు, నంగునూరు కృష్ణమూర్తి, సింగారం పెంటయ్య, మొలుగు సోమలింగం, ఇమ్మడి నర్సింలు, పుసునాల సాయి కృష్ణ, నంగునూరు సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద పట్టణ శాఖ అధ్యక్షులు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.



## పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



అడ్డగూడూర్/మార్చి 29( ప్రజా కలం ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ కుటుంబ సమేతంగా హాజరైనారు. వారి వెంట అడ్డగూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి ,కాంగ్రెస్ నాయకులు పాశం సత్యనారాయణ, నిమ్మనగోటి యాదరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాతెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం
### జెండా ఆవిష్కరణ చేసిన పట్టణ శాఖ అధ్యక్షులు బైరు లక్ష్మయ్య

భూదాన్ పోచంపల్లి మార్చ్ 29, (ప్రజా కలం ప్రతినిధి)



పోచంపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు బైరు లక్ష్మయ్య గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక అంగన్వాడి స్కూల్లో పిల్లలకు బిస్కెట్ల పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలోభారత ఆంజనేయులు , భారత భూషణ్ , గంజి కృష్ణ , కుక్కల మహేష్ , వేముల వాసుదేవ్ , ఈపూరి బాలయ్య , ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ

వలిగొండ మార్చి 29 ప్రజాకలం:రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన మాజీ ఛైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి తన సొంత నిధులతో గ్రామంలోని 65 మంది ముస్లిం కుటుంబాలకు రంజన్ కిట్లు కానుకలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని,ముస్లింలు పవిత్ర రంజాన్ ను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భీమనబోయిన భిక్షపతి,సింగిల్ విండో వైస్ ఛైర్మన్ జడిగే భిక్షపతి,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ మొగిలిపాక రమేష్, మాజీ ఉప సర్పంచ్ భీమనబోయిన నరసింహ,మాజీ ఉప సర్పంచి విష్ణు చారి,మాజీ పాలసంఘం ఛైర్మెన్ పబ్బు సత్తయ్య,ఇంద్ర రెడ్డి,మైనారిటీ నాయకులు షేక్ సైదులు,షేక్ మౌలానా,షేక్ ఖాసిం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దసాని శేఖర్ రెడ్డి,జడిగే సత్యరాములు,జడిగే మహేష్,ఉకుర్తి బిక్షపతి,మొగిలిపాక పెంటయ్య,జడిగే మల్లయ్య,ముద్దసాని వెంకట్ రెడ్డి,మర్ల నరసింహ,గుండెపూరి ఉపేందర్,సింగం మహేష్,భీమనబోయిన మచ్చేందర్,షేక్ అజిత్, తదితరులు పాల్గొన్నారు.





# యాదగిరిగుట్ట సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్

యాదగిరిగుట్ట, మార్చి 29 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదగిరిగుట్ట సమీపంలో ట్రాఫిక్ సీఐ వైస్ కృష్ణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను నడుపుతున్న డ్రైవర్లను ప్రత్యేక మిషన్ తో పరీక్షలు నిర్వహించి మద్యం సేవించిన పలువురి పై కేసులను నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని తప్పకుండా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆరోగ్యంగా, ఆర్థికంగా, ప్రాణహాని కలుగుతుందని సిఐ చెప్పారు. సిఐ వెంట శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు బృందం పాల్గొన్నారు.



# జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక...

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ కు చెందిన జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నూతన అధ్యక్షులు ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ కుమారి పండిటి, జాయింట్ సెక్రటరీ రాములు, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు అశోక్ ఎర్రోళ్ల తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేయరాదు:అల్వాల్ ట్రాఫిక్ సిఐ ఎ.నాగరాజు

ప్రజాకలం/మేడ్చల్ జిల్లా (ప్రతినిధి) ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేయరాదని అల్వాల్ ట్రాఫిక్ సిఐ ఎ.నాగరాజు పేర్కొన్నారు. శనివారం హకీంపేట బస్ డిపోలో కత్తగా నియమించబడిన RTC డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివిధ రకాల రోడ్డు ప్రమాదాల, వీడియోలు, వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘనల వీడియోలను చూపించడం ద్వారా ట్రాఫిక్ నియమాలు నిబంధనల గురించి వివరించారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్‌ను నివారించాలని వారికి సూచించారు. పాదచారులకు అంతరాయం కలిగించే జీబ్రా క్రాసింగ్ ప్రదేశంలో బస్సును ఆపవద్దని మరియు బస్ బేల వద్ద బస్సులను నిలపాలని తెలిపారు. ఈ విషయాన్ని అన్ని RTC డ్రైవర్లు నియమాలను తప్పకుండా పాటించాలని వారికి స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 102 మంది ఆర్టీసీ ట్రైనింగ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో నూతన సంవత్సర ఉగాది వేడుకలు

భూదాన్ పోచంపల్లి మార్చ్ 29 ప్రజా కలం ప్రతినిధి

నూతన సంవత్సర ఉగాది సంవత్సర వేడుకలు కృష్ణవేణి పాఠశాలలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులతో విశ్వక్రో దినామ సంవత్సర వేడుకలు సాంప్రదాయ దుస్తులను ధరించి షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి భక్షాలను దేవుడికి సమర్పించి నూతన సంవత్సరంలో తల్లిదండ్రులకు గురువులకు ప్రపంచంలో కూడా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తెలుగు నెలలతో సంతోషంగా ఉంది ఆటపాటలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ వంగూరి పాండు మాట్లాడుతూ చదువులు సంస్కారాలతో సాగాలని కృష్ణవేణి పాఠశాల ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, డైరెక్టర్ వంగూరి స్వాతి , ఉపాధ్యాయుల బృందం పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .




# భరతమాత కడుపున ఉదయించిన కిరణమే కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్



భూదాన్ పోచంపల్లి మార్చ్ 29 , (ప్రజా కలం ప్రతినిధి)

బ్రిటిష్ దోపిడీ లీడర్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న కిషన్ సింగ్ కుటుంబంలో తన తాత తండ్రుల వారసత్వాన్ని నరనరాన పునికిపుచ్చుకున్న వాడు కామ్రేడ్ భగత్ సింగ్ అని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, పీ వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ లు అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలను మార్చ్ 23 నుండి 30వరకు జరపాలని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పోచంపల్లి పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిపిన వర్ధంతి సభలో పగడాల శివ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా హాజరైన జనార్ధన్, కుమార్ లు మాట్లాడుతూ దేశ విముక్తి కోసం చిన్నతనం లోనే స్వతంత్రోద్యమ బాట బట్టి 23 ఏళ్లకె ఉరికొయ్యకు వేలాడాడనీ, స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదు, పాలించే విధానం మారాలని, తెల్లదొరలు పోయి నల్ల దొరలు వచ్చినంత స్వతంత్రం కాదనీ, ప్రజలకు నిజమైన స్వేచ్ఛా, సమానత్వం వచ్చిన రోజే స్వతంత్రమని, మనిషిని మనిషి దోపిడీ చేసే వ్యవస్థ అంతమవ్వాలని, భగత్ సింగ్ కలలు గన్న సమాజం వచ్చిన నాడే నిజమైన స్వతంత్రమని వారు అన్నారు. ఇవాళ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ పౌరులపై ముఖ్యంగా ఆదివాసీలపై చేస్తున్న హత్యాకాండ "ఆపరేషన్ కగార్" ని వెంటనే అపాలని, మతం పేరుతో ప్రజలను విభజించి దేశంలో హింసా వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, డీలిమిటేషన్ పేరుతో దక్షిణ భారతదేశంపై దాడి చేస్తున్నారని, నియోజకవర్గాల పెంపులో దక్షిణాది మొత్తంలో పెరిగే స్థానాలు కేవలం ఉత్తరప్రదేశ్, బీహార్ లోనే పెరుగుతున్నాయని, తద్వారా నిధుల కేటాయింపులో కూడా దక్షిణాదికి అన్యాయం చేస్తుందని, బీజేపీ చేస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువతరం పోరాడాలని, రాష్ట్రంలో ఆరు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలం దాటివేస్తుందని, రాష్ట్రంలో యువ వికాసం పేరుతో ప్రవేశపెట్టిన పథకం పూర్తి లోపాలతో ఉందని, 10 ఏళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వకుండా ఇవాళ యువ వికాసం రావాలంటే రేషన్ కార్డులు రావాలని షరతులు పెడుతున్నారని, రాష్ట్రంలో అర్హత ఉన్న అందరికి ఈ పథకం ఇవ్వాలని, గడువు తేదీని పెంచాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో యువతరం పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎదురించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై. ఎల్. జిల్లా అధ్యక్షకార్యదర్శులు మారుజోడు సిద్దేశ్వర్,సాదుల శ్రీకాంత్, పి.డి.ఎస్. యూ. జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్, పోచంపల్లి పట్టణ నాయకులు పోతగాళ్ల నర్సింహులు, గోరుగంటి ముత్యాలు, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ,కోశాధికారి శికిలం వెంకటేశ్, జిల్లా నాయకులు ఆకుల కృష్ణ, శికిలం కుమారస్వామి, ఇక్కిరి శ్రీనివాస్, కుండె బీరయ్య, నాగరాజు,వి.బాలరాజు,ఆర్.ఉదయ్,తలారి వెంకటేశ్, నర్సింగరావు పగడాల సతీష్, గోరుగంటి నవీన్, కంసాని సతీష్, పోతగళ్ల ధనంజయ ,కరగల బాల నరసింహ, కులను మోహన్ రెడ్డి ,ముటాపురం కుమార, వంగూరి శంకరయ్య నోముల నాగరాజు ,గుండు దానయ్య ,సురేష్ ,సత్తయ్య, ప్రసాద్ కుమార్ ,ప్రవీణ్, హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు చంద్రబాబు నాయకత్వం అవసరం మహిళా నేత షకీలా రెడ్డి




హైదరాబాద్, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రానుందని టిడిపి మాజీ మహిళా అధ్యక్షురాలు షకిలారెడ్డి భీమా వ్యక్తం చేశారు. పార్టీ వైభవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని టిడిపి కార్యాలయంలో అధినేత తెలుగు వారి ఆరాధ్య నాయకుడు ఎన్టీఆర్కు నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ విజయం చారిత్రాత్మక విజయం సాధించిన చంద్రబాబు నాయుడు తనదైన చలిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బాబు నాయకత్వం అవసరం ఉందని గుర్తు చేశారు. బాబు విజినరి లీడర్ అని,ముందు చూపు భవిష్యత్తుకు పునాదులు వేస్తాడని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సేవలందించిన సమయంలోనే సైబరాబాద్ నగరాన్ని ఏర్పాటు చేసి హైటెక్ సిటీతో,ఐటీ కంపెనీలు హైదరాబాద్ కు తీసుకొచ్చిన ఘనత ఆయనదే అని గుర్తు చేశారు.అమెరికా రాజకీయాల్లో తెలుగు వారు సత్తా చాటి పరిపాలనలో భాగస్వాములు అవుతున్నారని వెల్లడించారు. చంద్రబాబు ప్రారంభించిన జీనం వ్యాలిలో వ్యాక్సిన్ కనుగొని ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ఘనత ఆయనదే అన్నారు. బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా ఎదిగేందుకు కారణమయ్యారని వెల్లడించారు. 30 ఏళ్ల క్రితమే రెయిన్ హార్వెస్ట్ పిట్ కు చంద్రబాబు నాయుడు పునాది వేశారని స్పష్టం చేశారు. మహిళలు ఉపాధి ఉద్యోగంతో ముందుంటే అందరు బాగుంటారని చంద్రబాబు తెలిపారని స్పష్టం చేశారు. మహిళలు స్పీకర్,ఎమ్మెల్యేలుగా రాజకీయాల్లో ఎదిగేందుకు టీడీపీ పూర్తి మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. గత ఎన్నికలో ఓ పార్టీ కి తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపడంతో గెలిచి అధికారంలోకి వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో టీడీపీ గెలుపు సాధిస్తుందని అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా ఆమె చూసి చెప్పారు.

# కార్యకర్తల పార్టీ తెలుగుదేశం నందమూరి రామకృష్ణ

## సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ ఎన్టీఆర్



సికింద్రాబాద్ :

మార్చ్ 29 ప్రజా కలం ప్రతినిధి.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని నందమూరి రామకృష్ణ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ సీతాఫల్మండి లో ఏర్పాటుచేసిన ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తెలుగు జాతికి, మన పౌరుషం ను చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంతో మంది నేతలను,కార్యకర్తలకు టిడిపి ఆదరించి గుర్తింపునిచ్చిందని వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలకు ఇద్దరు సీఎంలు అందించిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. రాష్ట్రంలో అటు కేంద్రంలో కీలక పాత్ర పోషించిన టిడిపి, పార్లమెంటులో స్పీక్ మహిళా స్పీకర్ కు అవకాశం కల్పించాలని, రాష్ట్రంలో అనేకమంది బి బడుగు బలహీన వర్గాలకు చెందిన నేతలకు ప్రజా ప్రతినిధులుగా పట్టం కట్టించిన ఘనత టిడిపిదే అన్నారు. తెలుగు ప్రజలు ఉన్నంత వరకు పార్టీ నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలకు నాంది పలికింది ఎన్టీఆర్ కాగా, ఆయా సంక్షేమ పథకాలను ఇతరపార్టీలు అవలంబిస్తు న్నాయని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగా, శక్తులు తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారం చేపడతామని భీమా వ్యక్తం చేశారు. తాను కూడా పార్టీలో ఒక కార్యకర్తనేనని ఈ సందర్భంగా ఆయన మీడియాకు వెల్లడించారు. రైతులు పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్టీఆర్ అండ పేద బడుగు బలహీన వర్గాలు రైతుల కోసం టిడిపి ఫౌండర్ ఎన్టీఆర్ చొరవ తీసుకున్నారని టిడిపి సికింద్రాబాద్ ఇన్చార్జి శ్రీనివాస్ వెల్లడించారు. తెలుగు వారిని సంగటితం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన రెండు రూపాయల కిలో బియ్యం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట నుంచే ప్రారంభమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి మార్చ్ 30 అశోక్ నగర్ వాసవి క్లబ్ మరియు లోకల్ ఫ్రెండ్స్ మనం వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రతినెలా అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం పటాన్చెరువు గవర్నమెంట్ హాస్పిటల్ లో 200 మందికి



అన్నదాన కార్యక్రమం చేశారు వాసవి క్లబ్ మనం అశోక్ నగర్ వారి ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులకు నోట్బుక్స్ మెదక్ జిల్లా రేగోడు మండలంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు త్రాగునీటి కొరకు స్టీల్ వాటర్ బాటిల్ లను చిరు వ్యాపారులకు ఎండ తగలకుండా అంబ్రెల్లాలు కూడా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భానురి నర్సింలు అంజయ్య గుప్తా జ్ఞానేశ్వరి నాగేశ్వరరావు హరి శివరామకృష్ణ , వెంకన్న ప్రెసిడెంట్ వెంకట తేజ , దీప్తి తులసి ,సింధు , శ్రవణ్ మరియు లోకల్ ఫ్రెండ్స్ కలిసి విజయవంతం చేశారు.

# టీ 20 క్రికెట్ మ్యాచ్ లో పోలీసు టీమ్ విజయం

## జర్నలిస్టులు పోలీసుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

కంటోన్మెంట్: 29 ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ ప్రాంతంలో క్రీడమైన దానాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 24 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కారా?నా పోలీస్, కంటోన్మెంట్ మీడియా జట్ల మధ్య 20 20 క్రికెట్ మ్యాచ్ ఏఓసి సెంటర్లోని తాపర్ స్టేడియంలో శనివారం జరిగింది.దీనికి ముఖ్యఅతిథి గా ఎమ్మెల్యే,తిరుమలగిరి



ఏసీపీ రమేష్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ హాజరై మ్యాచ్ ను ప్రారంభించారు.అనంతరం కొద్దిసేపు బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్నారు.కంటోన్మెంట్ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. పోలీసు, మీడియా క్రీడాకారులు కలిసి క్రికెట్ టీమ్ లను నిర్వహించడం అభినందనీయ మని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఎమ్మెల్యే తో పాటు తిరుమలగిరి ఏసీపీ రమేష్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, మార్కెట్ యార్డు మాజీ సభ్యుడు దేవులపల్లి శ్రీనివాస్, శ్రీరామ క్యాటర్స్ అధినేత ఎన్.నాగభూషణం రెడ్డి తదితరులు మ్యాచ్ ను వీక్షించారు. మొదటగా బ్యాటింగ్ చేసిన మీడియా జట్టు నిర్ణత 20 ఓవర్లలో 129 పరుగులు చేసింది, అనంతరం కారా?నా పోలీస్ జట్టు 130 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. కారా?నా పోలీస్ టీం కెప్టెన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ,సబ్ ఇన్స్పెక్టర్లు లకన్ రాజ్,రవి కుమార్,నరేష్,హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ రమేష్ కుమార్,ప్రవీణ్ కుమార్, హరిబాబు,మీడియా టీం కెప్టెన్ వంశీ,సుధీర్, సతీష్,మాణిక్యాలరావు,ఎల్లేష్, వెంకట్, కిరణ్, కోటి, రాంబాబు, ప్రవీణ్,శ్రీకాంత్,సాయి యాదవ్, టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, మీడియా జట్టుసభ్యులకు ప్రత్యేక భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిన శ్రీరామ క్యాటరింగ్ సర్వీసెస్ అధినేత ఎన్.నాగభూషణ్ రెడ్డికి,ఏఓసి తాపర్ క్రీడామైదాన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన క్రికెట్ టీం సభ్యులు, ఈ క్రికెట్ మ్యాచ్ కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహిళా పోలీస్ సిబ్బంది..





## ఇఫ్తార్ సర్వమత సౌభాతృత్వం

### ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ : మార్చి29 ప్రజా కలం ప్రతినిధి
సితాఫలమండీ డివిజన్ లోని రెడ్ క్రాస్ హాస్పటల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సర్వ మత సౌభా తృత్వాన్ని చాటుతాయని అన్నారు. పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసూరి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ నేత రామేశ్వర్ గౌడ్, నిర్వాహకులు ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల దినోత్సవం పురస్కరించుకొని బహుమతుల ప్రధానం

ప్రజా కలం ప్రతినిధి మార్చి 29 సంగారెడ్డి వాసవి క్లబ్ వనిత అశోక్ నగర్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని సెలబ్రేషన్స్ ఘనంగా



జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భానూరి మంజుల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళలు అందరూ తంబోలాగే వివిధ వినూత్నమైన ఆటల పాటల పోటీలతో అందరూ కలిసి సంబరాలు చేశారు చేశారు విచ్చేసిన ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రధానం చేశారుఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి వాసవికుల గణిత అశోక్ నగర్ ప్రెసిడెంట్ శృతి సెక్రెటరీ రమాదేవి ట్రెజరర్ ధనలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు

## చలివేంద్రాన్ని తొలగించడం దుర్మార్గం

### మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

మల్కాజిగిరి,మార్చ్ 29(ప్రజా కలం ప్రతినిధి)
ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తొలగించడం కక్షపూరిత చర్యగా భావిస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తెలిపారు. శనివారం మల్కాజిగిరి చౌరస్తాలో వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు



చలివేంద్రం ఏర్పాటు చేస్తే ఇందిరా గాంధీ విగ్రహానికి అడ్డంగా సాకు చూపిస్తూ కక్షపూరితంగా జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తొలగించడంతో నిరసన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లాగా కమిషనర్ వ్యవహరిస్తున్నాడని జగదీష్ గౌడ్ విమర్శించారు. చౌరస్తాలో ప్రతి సంవత్సరం సందర్భాన్ని బట్టి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని విగ్రహానికి అడ్డంగా లేకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలతో డిసి దీన్ని తొలగించడం సిగ్గుచేటని ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసే వాటిని తొలగిస్తే ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధిగా గెలిచిన ఎమ్మెల్యే ఫ్లెక్సీలను తీసివేసిన తీరు డిసిది ఓ కాంగ్రెస్ నాయకుడిలా ఉందన్నారు. అధికార పార్టీకి వత్తాసుగా ఉంటున్న అధికారి రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. మల్కాజిగిరిలో రాజకీయాల్లో కుటుంబ లా ఉండేవి అని ఇప్పుడు మంచికి చెడుకు ఎవరికి వద్దకు వెళ్లకుండా ఓ నాయకుడు చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిన్న యాదవ్,నీలం సతీష్,బాబు రావు పటేల్,జనార్ధన్,శ్రీకాంత్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ఉగాది పండుగ వేడుకలు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 29.
దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా ఉగాది సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేహరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు తెలుగుదనము ఉట్టిపడేలా ఉగాది సంబరాలు నిర్వహించారు.



జీవితంలో కష్టాల, సుఖాలు మరియు బాధలు ఉంటాయని, ఈ ఉగాది మీ జీవితంలో సుఖ సంతోషాలు మరియు సంపద, ఆరోగ్యం ఆయుష్యు అందివ్వడానికి ఉగాది పండుగ జరుపుకుంటారని ఉగాది విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులపై నిఘా ఉంచాలి.

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 29. దౌల్తాబాద్, రాయపోల్ పోలీస్ స్టేషన్లను శనివారం జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లకు సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సుచించారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు. ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. రాయపోల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు.

పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, పోలీస్ స్టేషన్ల సిబ్బంది, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల సమస్యను త్వరగా పరిష్కరించండి

### సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన సిపిఎం, ఇంటి స్థలాల పోరాట కమిటీ బృందం



మహేశ్వరం, మర్చి 29,(ప్రజా కలం)
రామోజీ ఫిలిం సిటీ నాగంపల్లి సర్వేనెంబర్ 189, 203లో పేదలకు ఇచ్చినటువంటి 60గజాల ఇంటి స్థలాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి లబ్ధిదారులకు ఇంటిస్థలంలోనే ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని ఈరోజు ఇంటి స్థలాల పోరాట కమిటీ, సిపిఎం బృందం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వగడాల యాదయ్య మాట్లాడుతూ 18 ఏళ్లుగా రామోజీ ఫిలిం సిటీ లో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాల కోసం పోరాటం సాగిస్తున్నామని మొన్న చలో రామోజీ ఫిలిం సిటీ కార్యక్రమం సందర్భంగా ఇంటి స్థలాల వద్దకు లబ్ధిదారులందరూ వెళితే శాంతియుతంగా ఉన్న లబ్ధిదారులపై పోలీసులు అకారణంగా మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చుకెళ్లారని తెలిపారు. సిపిఎం నాయకులను లబ్ధిదారులను అరెస్టు చేశారని, ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా కూడా ఫలితం లేకుండా పోయిందని అందుకోసవే లబ్ధిదారులందరూ తమ స్థలాల దగ్గరికి వెళ్లాల్సి వచ్చింది అన్నారు. ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్న పేదలకి ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్తుందని కానీ ఇంటి స్థలమే లేకుంటే ఇల్లు ఎక్కడ నిర్మించుకోవాలని అన్నారు. కాబట్టి లబ్ధిదారులకు కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే వారికి చెందేలా సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని అన్నారు. ఇంటి స్థలాలకు కేటాయించిన స్థలాన్ని రామోజీ యాజమాన్యం వారు కబ్జా చేసి ఉపయోగించుకుంటున్నారని, ఆ స్థలాల్లోకి ఎవరు రాకుండా కందకాలు తీశారని ఉన్నారు. రామోజీ ఆక్రమించిన ప్రభుత్వ రోడ్డును ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లబ్ధిదారుల కేటాయించిన స్థలాల్లోని వారికి ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు.

ప్రభుత్వానికి నివేదిక పంపించాము: కలెక్టర్

రామోజీ ఫిలిం సిటీ లో ఇంటి స్థలాల విషయం ప్రభుత్వం నివేదిక అడిగిన వెంటనే పంపించాము. తొందరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామేల్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ బుగ్గరాములు, సిహెచ్ జంగయ్య, ఇంటి స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ పి.జగన్, మండల కమిటీ సభ్యులు ఎం.ఆనంద్, ఏ.నరసింహ, మాజీ ఎంపిటిసి బిక్షపతి, ఓ.కృష్ణ, డి.శ్రీనివాస్, సిహెచ్ బాలరాజ్, వంది యాదయ్య,కె జంగయ్య, జి.అశోక్, పి.స్వామి, కట్ట పాండు తదితరులు పాల్గొన్నారు.

## నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు

కూకట్ పల్లి, మార్చి 29, ప్రజా కలం ప్రతినిధి:
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉగాది పండుగను



పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి మరియు ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి లు మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ అగ్రహారం గ్రామంలో విషాదం....

**- బట్టలు ఉతికేందుకు వెళ్లి ముగ్గురు పిల్లల తో పాటు మహిళ చెరువులో పడి దుర్మరణం**

**- ఇద్దరు పిల్లలు, మహిళ శవాలు వెలికితీత మరో చిన్నారి శవం కోసం గాలింపు...**

ఎల్లారెడ్డి మార్చి 29 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల వెంకటాపూర్ అగ్రహారం గ్రామంలో శనివారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గ్రామ సమీపంలోని చెరువులో బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి ఓ వివాహిత మహిళ ముగ్గురు పిల్లలు



దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు గ్రామస్తులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. వెంకటాపూర్ అగ్రహారం గ్రామానికి చెందిన బొమ్మర్థి లక్ష్మయ్య కు ఒక కుమారుడు లింగయ్య (28) కలడు. ఇతనికి గతంలో మండలంలోని కళ్యాణికి చెందిన మహిళతో వివాహం అయింది. వీరికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు సంతానం కలరు. అనంతరం కొన్నాళ్ల క్రితం లింగయ్య మొదటి భార్య అనారోగ్యంతో చనిపోయింది. తర్వాత అతను మరో మహిళను వివాహం చేసుకున్నాడు. కాగా శనివారం గ్రామ సమీపంలోని చెరువులో బట్టలు ఉతికేందుకు పిల్లలతో కలిసి వెళ్లిన లింగయ్య రెండవ భార్య మౌనిక (26), అతని మొదటి భార్య పిల్లలు మైథిలి (10), అక్షర (9), వినయ్ (7) ఎల్లారెడ్డి పెద్ద చెరువులో పడి మరణించారు. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు గ్రామస్తుల సహాయంతో ఇద్దరు పిల్లల శవాలతో పాటు మహిళ శవాన్ని వెలికి తీశారు. మరో చిన్నారి మైథిలి మృతదేహం కోసం గాలిస్తున్నారు. వెలికి తీసిన శవాలను ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషాదకర సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి

### చింతల అరుణ సురేందర్ యాదవ్

నాగోల్, మార్చి 29(ప్రజా కలం):
శనివారం నాగోల్ డివిజన్ పరిధిలోని ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శ్రీనివాస నగర్ (విశాలాంధ్ర) కాలనీ వారి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య నిర్వహించిన సేవ్ వాటర్ సేవ్ లైఫ్. ఇంకుడు గుంతలపైన అవగాహన సదస్సు, కార్యక్రమంలో పాల్గొన్న నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ




సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాబోయే రోజులలో వాటర్ సమస్య ఎక్కువగా ఉన్నందున దాన్ని దృష్టిలో పెట్టుకొని వాటర్ సేవ్ చేయవలసిందిగా వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రతి అపార్ట్మెంట్ దగ్గర ఇంకుడు గుంత తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఇంకుడు గుంత ప్రతి ఇంటికి తప్పనిసరిగా చేసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది వారితో పాటు వాటర్ మేనేజర్ రాజు వాటర్ ఈ డి సత్యనారాయణ, కాలనీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి . జైపాల్ రెడ్డి . వినోద్ రెడ్డి తో పాటు కాలనీ వాసులు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ లో ఉద్యమాల నిషేధం రాజ్యాంగ విరుద్ధం




మల్కాజిగిరి,మార్చ్29(ప్రజా కలం ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ లో ఉద్యమాలను నిషేధిస్తూ సర్క్యులర్ ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం అని ఓయూ ప్రొఫెసర్లు అన్నారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఓయూ లో ఇచ్చిన సర్క్యులర్ రద్దు చేయాలని,ఓయూ విద్యార్థుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మరియు ఎస్సీ.ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్,ఓయూ పూర్వ విద్యార్థి నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ పూల మాల వేసి దీక్షలను ప్రారంభించారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, పాలమూరు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్,ఓయూ రీసెర్చ్ స్కాలర్, సీతాఫల్ మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ,ఓయూ పూర్వ విద్యార్థి నేత సత్యవతి విద్యార్థుల నిరసన దీక్ష కి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నేతలు,ముఖ్య అతిథులు గడ్డం లక్ష్మణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్,రాథోడ్ లు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగిన ఎదిరించి నిలిచి బాధితులకు భరోసా ఇచ్చే గొప్ప చరిత్ర ఉస్మానియా సొంతమని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక నిర్బంధాలను ధిక్కరించి తెగువతో పోరాడిందని గుర్తు చేశారు. మూడేళ్ల అధికారంలో ఉండే వైస్ చాన్సలర్ రాజ్యంగా విరుద్ధంగా సర్క్యులర్ ఇవ్వడం పరిపాలనలో అజ్ఞానాన్ని తెలుపుతుందని అన్నారు. విశ్వ విద్యాలయాలు భావ సంఘర్షణ కేంద్రాలని, మేధో మధనాలు,చర్చలు, నిరసనలు విశ్వ విద్యాలయంలో అంతర్భాగమని తెలిపారు. వర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు, వర్సిటీలు ముందుకు రానపుడు విద్యార్థులు తమ నిరసనను వ్యక్తంచేస్తారని దానిని మానవతా దృక్పథంతో వర్సిటీ అడ్మినిస్ట్రేషన్ చూడాలని అన్నారు. కానీ నేడు ఓయూ లో దానికి విరుద్ధంగా పాలన సాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంలో జోక్యం చేసుకొని విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన భావప్రకటన హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తామనే హామీ పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ సర్క్యులర్ రద్దు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఓయు లో ఉద్యమాలను నిషేధిస్తూ సర్క్యులర్ వచ్చిన నేపద్యంలో రాజ్యాంగ విరుద్ధమైన ఈ సర్క్యులర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరి బహిరంగం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ, డి.బి.ఎస్ ఏ, బి.ఆర్.ఎస్ వి, టి.ఎస్. యూ, ఎం.ఎస్.ఎఫ్, అంసా,ఎస్.ఎస్.యూ, జె.వి.ఎస్, స్పోర్ట్స్ ఫెడరేషన్, డి.ఎస్.యూ, ఏ.ఐ.డి.ఎస్.ఓ, ఎస్.ఎస్.ఎఫ్,జనసేన విద్యార్థి విభాగం,తెలంగాణ గిరిజన శక్తి,బి.ఎస్.ఎఫ్, ఏ.ఎస్.యూ,ఓయూ జాక్, టి. డి.ఎస్.ఎఫ్, ఎం.ఎస్.యూ,ఎం.ఎస్. ఏ.తదితర విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

# బడంపేట్ కమిషనర్ నిర్లక్ష్య ధోరణిపై బీజేపీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం

## ప్రజలకు అందుబాటులో లేని బడంపేట్ మున్సిపల్ కమిషనర్

## బడంపేట్ బీజేపీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి

బాలాపూర్, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రజలకు అందుబాటులో లేరని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ బడంపేట్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి గారు ఆక్షేపించారు.ప్రజల కష్టాలను వింటూ, వాటికి పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఉన్న కమిషనర్ కార్యాలయంలో హాజరు కాకపోవడం అత్యంత నిర్లక్ష్యంగా, ప్రజావ్యతిరేకంగా మారింది. ఎన్నో సమస్యలతో మున్సిపల్ కార్యాలయాన్ని ఆశ్రయించే ప్రజలు కమిషనర్ గారిని కలవలేక వెనుదిరిగే పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత పొందేందుకు కమిషనర్ హాజరు వివరాలను (సమాచార హక్కు చట్టం) ద్వారా అధికారికంగా కోరినట్టు రాల్లగూడ రామకృష్ణారెడ్డి తెలిపారు.ప్రజా ప్రతి నిధులను పట్టించుకోకుండా, ప్రజలే ఎన్నుకున్న స్థానిక సంస్థలపై ఆధికారం చెలాయించే అధికారుల నిర్లక్ష్యాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. కమిషనర్ తక్షణమే కార్యాలయంలో అందుబాటులోకి రాకపోతే, బీజేపీ ప్రజల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉందని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించబోమని బీజేపీ హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో సైదులు, మహేశ్వరం మధుసూదనా చారి, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి






మహేశ్వరం, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిగ్రీ కాలేజ్ నాలుగో వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రస్తావించారు. ఆమె మాటల్లో, ప్రతి విద్యార్థి ఆర్థిక పరిస్థితులు ఎంతగానో ప్రభావితం చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఉచిత విద్య అందించడం ద్వారా సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనతో ప్రాంతీయ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్హతలను అభివృద్ధి చేయడానికి ఇది గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో విజయం సాధించేందుకు ఈ కళాశాల మరింత తోడ్పడాలని ఆకాంక్షించారు. ఉచిత విద్యను అందించేందుకు తీసుకున్న చర్యలు, విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కాకుండా, సమాజ అభివృద్ధికి పునాది వేస్తాయని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్, అధ్యాపకులు, మాజీ కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం లో అభివృద్ధి పనులు

## పెంచిన ఇంటి పన్నుల విషయం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాను

## చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి





మహేశ్వరం, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు వారికి మద్దతుగా శనివారం నాడు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి దీక్ష శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసారని, కేవలం కేంద్ర ప్రభుత్వా నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, మున్సిపల్ కార్పొరేషన్లు అమృత్ మిషన్ నిధులతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పన్నుల పెంపు కారణంగా సామాన్య ప్రజలకు భారం కలిగించడంతోపాటు మధ్యతరగతి కుటుంబాల జీవితాలలో తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. వెంటనే పన్నుల పెంపును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేద ప్రజలను ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ,ఆసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గోల్డెన్ వాకర్స్ టీం ఆర్యవైశ్య గ్రూప్

## దేవాలయం ఫౌండర్ ట్రస్టీలు బేర బాలకిషన్

మహేశ్వరం, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

అమావాస్య సందర్భంగా సరూర్నగర్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథ దేవస్థానంలో గోల్డెన్ వాకర్స్ టీం( ఆర్యవైశ్య గ్రూప్.. కొత్తపేట చౌరస్తా సరూర్నగర్ వారి ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు జరిగిన "అన్న ప్రసాదం పంపిణీ " కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,ప్రముఖ వ్యాపారవేత్త లక్ష్మీ కన్వెన్షన్స్ ఫంక్షన్ హాల్స్ అధినేత సూరి శెట్టి



శ్రీనివాస్ గుప్తా, గడ్డి అన్నారం ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు వరగంటి వేణుమాధవ్ గుప్తా గోల్డెన్ వాకర్స్ టీం నాయకులు ఎన్టీఆర్ కృష్ణ, నాగేష్ గుప్తా, సాంబమూర్తి గుప్తా,కూర శ్రీనివాస్ గుప్తా, చోలేటి ఆనంద్ గుప్తా ల తోపాటు సరూర్నగర్ గడ్డి అన్నారం ఆర్యవైశ్య సంఘం నాయకులు హాజరై సరూర్నగర్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారం మైసమ్మ కాశి వైద్యనాథ దేవస్థానంలో భక్తులకు అమావాస్య భోజనాలను 500 మంది భక్తులకు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సురిశెట్టి శ్రీనివాస్ గుప్తా, వరగంటి వేణుమాధవ్ గుప్తా మాట్లాడుతూ సరూర్నగర్ పట్టణంలో అనతి కాలంలోనే ప్రతిరోజు 200 మందికి భక్తిశ్రద్ధలతో నిత్యా అన్నదానం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న దేవాలయం ఫౌండర్ ట్రస్టీలు బేర బాలకిషన్ (బాలన్న ) ఆకుల అరవింద్ కుమార్ ను ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని వారు తెలిపారు.. బంగారు మైసమ్మ దేవాలయం అభివృద్ధికి. తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ పట్టణ పుర ప్రముఖులతో పాటు వివిఎం హెూం వాకర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కబీర్దాస్ గౌడ్, కోశాధికారి జక్కుల శ్రీశైలం యాదవ్, జయప్రకాష్ గుప్తా,రమణా సార్ ఐలయ్య యాదవ్ పాల్గొన్నారు.



# డిగ్రీ కాలేజీలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

మహేశ్వరం, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డిగ్రీ కాలేజీలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ



నూతనంగా వచ్చే సంవత్సరం రానున్న విద్యార్థులకు స్వాగతం పలికారు. మనం ఎక్కడ చదువుతున్నావ్ అనేది కాదు ఏ విధంగా చదువుతున్నామనేది ముఖ్యమని విద్యార్థులు ఆ మాదిరిగా మంచి మార్కులు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న కాలేజీ అటు పాలిటెక్నిక్ మరియు డిగ్రీ విద్యార్థులకు సరిపోవడం లేదని వీలైన మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి డిగ్రీ కాలేజీ సిబ్బందికి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో సీహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా రాజ్ కుమార్, అధ్యాపకులు డా సిహెచ్ వెంకట్ రెడ్డి, డా రేవతి, డా జ్యోతి, నరసింహ రాజు, డా రామరాజు, డా కిరణ్మయి, నర్సింహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాములపర్తి గ్రామంలో అమావాస్య అన్నప్రసాద కార్యక్రమ

గజ్వేల్ నియోజకవర్గం:29 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శనివారం రోజు కీ.శే బేతి రాంరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు బేతి మధుసూదన్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పితృదేవతల పేరు మీద అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మురికి శ్యాంసుందర్ రావు,అర్థం లక్ష్మణ్,బేతి వెంకట్ రెడ్డి,బేతి కిష్టారెడ్డి,మల్లారెడ్డి,బేతి నరసింహారెడ్డి,ఉప్పరి నర్సింగరావు,ఎడెల్లి మల్లేశం,జర్నలిస్టు దొడ్డచారి,కుమ్మరి కరుణాకర్,అహ్మద్,సంపత్ రెడ్డి,సోమ వెంకటేశ్,నాగ శేఖర్,సద్ది స్వామి రెడ్డి,కాళిదాస్,మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లి శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజు

శంషాబాద్, మర్చి 29,(ప్రజా కలం)

శని అమావాస్య సందర్భంగా మదనపల్లి శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజు గురువూ గారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, హమీదుల్లా నగర్ మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్, నరు?డ మాజీ ఎంపీటీసీ సందస వెల్లి శ్రీనివాస్, అమ్మపల్లి ఆలయ డైరెక్టర్ లు నీరటి అశోక్ ముదిరాజ్ గుండాల విశ్వనాథం, ప్రభాకర్ గౌడ్,మల్లికార్జున్ యాదవ్, శివ కుమార్ ఈశ్వర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నేడే తెలుగు నూతన సంవత్సరం ఉగాది





**హైదరాబాద్, ఎల్లారెడ్డి మార్చ్ 29 ప్రజా కలం ప్రతినిధి :** ఉగాది అనేది హిందూ నూతన సంవత్సర ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ పండుగను భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గోవాలో జరుపుకుంటారు. యుగాది లేదా ఉగాది అనే పదాలు 'యుగం' (యుగం) మరియు 'ఆది' (ప్రారంభం) అనే సంస్కృత పదాల నుండి ఉద్భవించాయి, ఇది 'నూతన యుగం ప్రారంభం' అని సూచిస్తుంది. సాధారణంగా ఆంగ్ల క్యాలెండర్‌లో మార్చి చివరిలో లేదా ఏప్రిల్ ప్రారంభంలో వచ్చే ఈ రోజు హిందువులకు చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. మహారాష్ట్రలో గుడి పద్వా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉగాది అలాగే కర్ణాటకలో యుగాది వంటి వివిధ పేర్లతో జరుపుకుంటారు. ఇది అనాదిగా గౌరవించబడిన సంప్రదాయం. ఈ రోజున సంప్రదాయాలలో ముగ్గులు లేదా రంగోలి వంటి రంగు రంగుల నేల నమూనాలను సృష్టించడం, తోరణం అని పిలువబడే మామిడి ఆకులతో తలుపులను అలంకరించడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, దాతృత్వం అందించడం, నూనె మసాజ్‌లు మరియు ఉత్సవ స్నానాలలో పాల్గొనడం, పచ్చడి అనే ప్రత్యేక వంటకాన్ని తయారు చేయడం చేసుకుంటారు. అనంతరం ప్రజలు హిందూ దేవాలయాలను సందర్శించడం జరుగుతుంది. ఆరు రుచుల మిశ్రమంతో కూడిన పచ్చడి, తెలుగు, కన్నడ హిందూ ఆచారాల ప్రకారం రాబోయే సంవత్సరంలో జీవితంలోని అన్ని అంశాలను స్వీకరించడాన్ని సూచిస్తుంది.

ఉగాది ప్రాముఖ్యత

ఉగాది అనే పదం యుగాది అనే పదం నుండి ఉద్భవించింది. ప్రధానంగా, యుగాది అనే పదం రెండు గొప్ప పదాల కలయిక: యుగం అంటే యుగం లేదా కాలంబీ మరియు ఆది అంటే ఏదో ఒకదాని ప్రారంభం. కాబట్టి, ఉగాది అంటే అక్షరాలా నూతన సంవత్సర ప్రారంభం అని అర్థం. ఈ పండుగను జరుపుకునే ప్రజలు బ్రహ్మ దేవుని పనిని గుర్తించడానికి ఈ పండుగకు ఎక్కువ ప్రాముఖ్యత ఉంది. యుగాల సృష్టికర్తగా ప్రభువుకు అప్పగించబడింది మరియు పండుగ రోజున ఆయనను ప్రశంసిస్తారు.

ఉగాదిని ఎలా జరుపుకుంటారు...

ఉగాది రోజుకు ఒక వారం ముందు నుండే పండుగ సందడి ప్రారంభమవుతుంది. ప్రజలు తమ ఇళ్లను శుభ్రపరచడం, అలంకరించడం ప్రారంభిస్తారు. చాలా ఇళ్ల ప్రవేశ ద్వారాలు రంగురంగుల రంగోలి నమూనాలతో అలంకరించబడతాయి ఎందుకంటే కొత్త సంవత్సరం రంగోలి యొక్క వివిధ రంగుల వలె ప్రకాశవంతంగా, రంగురంగులగా ఉంటుందని నమ్ముతారు. ప్రజలు సాధారణంగా సూర్యోదయానికి ముందే నిద్రలేచి, ఆచారం ప్రకారం నూనె రాసుకుని స్నానం చేసి, కొత్త బట్టలు ధరిస్తారు. దేవాలయాలు, గృహాలు, దుకాణాల ప్రవేశ ద్వారాల వద్ద మామిడి ఆకులను ఉంచుతారు. ఈ రోజున కొత్త వ్యాపార సంస్థలు, దుకాణాలు, మాల్స్ ప్రారంభోత్సవాలు సర్వసాధారణం. ఎందుకంటే ఉగాదిని కొత్తగా ఏదైనా ప్రారంభించడానికి సంపన్నమైన రోజుగా భావిస్తారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక రుచికరమైన వంటకాలు తయారు చేస్తారు. వాటిలో ఆరు విభిన్న రుచులను కలుపుకొని తయారుచేసిన పచ్చడి అనే ఒక రకమైన చట్నీ ఉంటుంది. దీనిని వేప పువ్వులు, కారం, చింతపండు, మామిడికాయ, బెల్లం, ఉప్పు కలిపి తయారు చేస్తారు. ఇందులో ఉపయోగించిన అన్ని పదార్థాలు జీవితంలోని వివిధ కోణాలను ప్రతిబింబిస్తాయి. పచ్చడి అనేది చాలా ఇళ్లలో తయారుచేసే ఒక ఆచార వంటకం. పచ్చడి కాకుండా, హెూళిగే, పులియోగురే వంటి వంటకాలను కూడా తయారు చేస్తారు.

పంచాంగ శ్రవణం...

ఉగాది పండుగలో మరో ముఖ్యమైన అంశం పంచాంగాన్ని వినడం. పూజారులు, జ్యోతిష్కులు, కుటుంబంలోని పెద్ద సభ్యులు చెప్పే రాబోయే సంవత్సరం గురించి సూచన. ఇవి కాకుండా, రాష్ట్రాల అంతటా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం వంటి సాంప్రదాయ ఆచారాలు కూడా సాధారణం. ఉగాది అంటే గతాన్ని వదిలి, జీవితంలో ఒక కొత్త దశ ప్రారంభాన్ని సానుకూల దృక్పథంతో స్వీకరించడం. ఆనందకరమైన పండుగ అయిన ఉగాదిని ప్రజలు శాంతి, ఆనందం, శ్రేయస్సుల మార్గదర్శిగా చూస్తారు.

# మతసామరస్యాన్ని పెంపొందించేది ఇఫ్తార్

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజిగిరి,మార్చి 29(ప్రజా కలం ప్రతినిధి)**

హిందూ ముస్లిం సోదరులంతా అన్నదమ్ముల్లగా కలిసి ఉండాలి అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మల్కాజిగిరి మౌలాలి డివిజన్ లో మైనంపల్లి అభిమాని మోహన్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ను అందించిన అనంతరం మాట్లాడుతూ హిందూ ముస్లింలు అన్నదమ్ముల కలిసి ఉండి ఎలాంటి మతాల గొడవలు లేకుండా మత సామరస్యాన్ని పెంపొందించేలా దేశవ్యాప్తంగా ఆదర్శంగా ఉండే విధంగా నడుచుకోవాలని కోరారు. తెలంగాణ హిందూ సోదరులకు ఉగాది శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ కే శ్రీనివాస్, ఆర్ ఎస్ ఎస్ ముస్లిం మంచ్ సౌత్ ఇండియా అధ్యక్షులు సత్తార్ భాయ్ ,కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, మైనారిటీ నాయకులు ఫరీద్ భాయ్, షకీల్, ఫరూక్, ఖుద్దూస్, మంద భాస్కర్, క్రాంతి, ఇస్తారీ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.వి.ఆర్ మదర్ అండ్ చైల్డ్ ఆస్పత్రిలో పసికందు మృతి

## వైద్యుల నిర్లక్ష్యంతో పాప మృతి చెందిందని బంధువుల ఆరోపణ

## మృతదేహంతో ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగిన బంధువులు




గజ్వేల్: 29 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల తమ పాప మృతి చెందిందని ఆరోపిస్తూ ఆసుపత్రిలోని పరికరాలను ధ్వంసం చేసిన సంఘటన. గజ్వేల్ పట్టణంలోని అర్.వి.అర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన దయ్యాల శ్రీకాంత్ – ఉమారాణి దంపతులకు చెందిన 3 నెలల పాపకు న్యుమోనియా వ్యాధి రావడంతో చికిత్స నిమిత్తం ఈ నెల 24 న ఆసుపత్రి లో చేర్పించడం జరిగిందని, పాప చికిత్సకు ప్రతి రోజు సుమారు 30 వేల రూపాయల చొప్పున రెండు లక్షల పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుంది. నాకు నా బంగారం పశువులను అమ్ముకొని మరి పాప చెపుతున్నాను ఖర్చు చేయడం జరిగింది. శనివారం పాపను డిశ్చార్జ్ చేసి ఇంటికి వెళ్లి చూడగా పాప మరణించిందని, తమ పాప మృతికి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఈ ఘటనతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోవడంతో పాప మృతదేహంతో బంధువులు ఆందోళన చేపట్టారు. ఆస్పత్రి యాజమాన్యం స్పందించకపోవడంతో రాయపోలు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆసుపత్రి ముందు అర్ధరాత్రి వరకు ఆందోళన కొనసాగిస్తున్నారు.



మృతదేహంతో ఆసుపత్రి ముందు ఆందోళన దిగిన మృతురాలి బంధువులు






## ప్రవాసీమిత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం

**హైదరాబాద్, మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి)**

గల్ఫ్ కార్మిక కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గల్ఫ్ భరోసా కు సంబంధించి ప్రవాసీ మిత్ర సంస్థ రూపొందించిన పోస్టర్ , డాక్యుమెంటరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో శనివారం ఆవిష్కరించారు. గల్ఫ్ కార్మికుల సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో ఈ డాక్యుమెంటరీని రూపొందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ , ప్రవాసీ మిత్ర ప్రతినిధులు మంద భీమ్ రెడ్డి , పి. సునీల్ కుమార్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు, పి.ఎల్ . కే. రెడ్డి, కళ్యాణ్ కుమార్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com